118

ఆంధ్ర రాష్ట్ర

# రైతుసంఘ సమావేశం, బెజవాడ.

(1943 మార్చి 15, 16)

118
118
1943
P No 23
Sl No 32

నివేదిక. నెం 1

OFFICE OF THE REGISTRAR OF BOOKS
26 APR 1943
MADRAS

Sl No 190
Acc. No 6706

( అన్ని అనుబంధ సంఘములకు )

1943

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘకార్యాలయం

: : బెజవాడ : :

ఆంధ్ర రాష్ట్ర

# రైతుసంఘ సమావేశం, బెజవాడ.

(1943 మార్చి 15, 16)

నివేదిక: నెం 1

OFFICE OF THE REGISTRAR OF BOOKS
26 APR 1943
MADRAS

★

(అన్ని అనుబంధ సంఘములకు)

అరణాలు

190
6706.

★

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘకార్యాలయం

:: బెజవాడ ::

# విషయ సూచిక


1. ఆంధ్రరాష్ట్రి రైతుసంఘ సమావేశ రిపోర్టు .... ....
2. రాష్ట్రిరైతుసంఘ నివేదిక 1942–43 .... .... .... 6
3. రాష్ట్రిరైతుసంఘ జమలు—ఖర్చులు .... .... ....
4. సంతాప తీర్మానం .... .... ....
5. కయ్యూరు కామ్రేడ్స్ .... .... .... 19
6. రాజకీయతీర్మానం .... .... .... 20
7. అధికాహారోత్పత్తి .... .... .... 31
8. రైతుఉద్యమంలో రంగాగ్రూపువిచ్చిన్నప్రయత్నాలు .... .... 35
9. రైతు-వ్యవసాయకూలీ సామరస్యం .... .... .... 37
10. రాయలసీమ, నెల్లూరుకరువు .... .... .... 41
11. నిర్మాణసమస్యలు .... .... .... 41
12. అడవిసమస్య .... .... .... 44
13. ఆయకట్టు నజరానా .... .... .... 45
14. ప్రాజెక్టుల నిర్మాణం .... .... .... 46
15. ప్రభుత్వ నిర్బంధచర్యల నిరసన .... .... .... 47
16. చిల్లరకరువు .... .... .... 48
17. సాముదాయక జరిమానాలు .... .... .... 49
18. పొగాకుపన్నులు .... ... 49
19. పంచాయితీ బిల్లు .... .... .... 50
20. ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం 1943–44 బడ్జెటు .... .... 53
21. పన్నులరద్దు .... .... .... 54



*Printed at Kranti Press, Tenali and Published by General SecretaryAndhra Provincial Ryots' Association BEZWADA.*


# ఆంధ్రరాష్ట్రి రైతుసంఘ సమావేశం, బెజవాడ.

## 20—3—43

పై సంఘ ప్రధమ సమావేశం మార్చి 15, 16 తేదీలలో బెజవాడ సంఘ కార్యాలయంలో జరిగింది. దీనికి జిల్లాలనుండి హాజరైన సభ్యులు. విశాఖ 3, తూ. గో 6, ప. గో. 7 కృష్ణ 32 గుంటూరు 13 నెల్లూరు 6 చిత్తూరు 5 కర్నూలు 4, అనంతపురం 2, బళ్ళారి 1 మొత్తం 79 మంది హాజరైరి. (మొత్తం సభ్యులు 108) ఇంతమంది సభ్యులు హాజరగుటకుకూడా ఇదే ప్రధమం కాబట్టి రాష్ట్రి రైతు సంఘాన్ని పునర్నిర్మించి పనిచేయుటకై అన్నిజిల్లాలలోని రైతుసేవకులు ఎట్టి గాఢవాంఛను కల్గియున్నారో తెలుస్తుంది.

సమావేశమునకు కామ్రేడ్ కడియాల గోపాలరావుగారు అధ్యక్షతవహించారు. రాష్ట్రిమహిళాపాఠశాల విద్యార్థినుల విప్లవగీతాలతో సమావేశం ప్రారంభమయింది. సభ్యులు పరిచయం చేయబడినపిమ్మట సంతాపతీర్మానం చేయబడినది. తర్వాత కామ్రేడ్ నండూరి ప్రసాదరావు ఆర్గనైజరు రిపోర్టును సమర్పించారు. చర్చలు జరిగినపిమ్మట కొద్ది సవరణలతో రిపోర్టు అంగీకరించబడింది. మధ్యాహ్నం సమావేశంలో జిల్లాలో జరిగిన రైతుసంఘకృషినిగూర్చి రైతులను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలనుగూర్చి జిల్లాల ప్రతినిధులు రిపోర్టులనిచ్చారు. ఇందువల్ల వచ్చిన ప్రతినిధులందరూ వివిధజిల్లాలలోని సమస్యలనుగూర్చి తెలిసికొని, రాష్ట్రిమంతకూ సంబంధించిన సమస్యలపై ఒకదృష్టిని ఏర్పరచుకొనుటకు అవకాశం గల్గింది. పిమ్మట ది 23-11-42 నుండి ది 14-3-43 వరకూ అయిన జమాఖర్చులను ఆర్గనైజరు సమర్పించగా అంగీకరించబడెను.

రాత్రి సమావేశంలో తీర్మానములపై చర్చజరిగెను. రైతుసేవకులపై నిర్బంధవిధానంపై కామ్రేడ్ రామినేని పిచ్చయ్యగారి తీర్మానం అంగీకరించబడింది. రాజకీయ తీర్మానమును కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుగారిచే ప్రతిపాదించబడినది. దీర్ఘమైన చర్చలు జరిగినపిమ్మట సవరణలతో తీర్మానం అంగీకరింపబడినది. మరునాడు ఉదయం మరల తీర్మానములపై చర్చ సాగించబడింది. కామ్రేడ్ నండూరి ప్రసాదరావుచే ఆహారసమస్యపై తీర్మానం ప్రవేశపెట్టబడి కొలది సవరణలచే అంగీకరించబడ్డది. కామ్రేడ్ ముక్కామల నాగభూషణంచే అధికాహారోత్పత్తిపై తీర్మానం ప్రవేశపెట్టబడి, స్వల్పసవరణలతో అంగీకరించబడింది.

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో కామ్రేడ్ నండూరి ప్రసాదరావుతెచ్చిన నిర్మాణ సమస్యలపై తీర్మానం చర్చానంతరం అంగీకరించబడింది. కామ్రేడ్ అ. వెం. శీ. రామారావుచే ప్రవేశపెట్టబడిన రైతు-వ్యవసాయకూలీ సామరస్యంపై తీర్మానం ఉత్సాహకరమైన చర్చలు జరిగినపిమ్మట స్వల్పసవరణలతో అంగీకరించబడింది. కామ్రేడ్ ఐ. సదాశివన్‌చే ప్రవేశపెట్టబడిన 'రాయలసీమ కరువు' తీర్మానం, కామ్రేడ్ రాటకొండ నర్సింహారెడ్డిచే ప్రవేశపెట్టబడిన అడవులపై తీర్మానం స్వల్పసవరణలతో అంగీకరించబడినవి. పిమ్మట కామ్రేడ్ నండూరి ప్రసాదరావుచే ప్రవేశపెట్టబడిన 'రంగా గ్రూపు- రైతుఉద్యమ విచ్ఛిన్నప్రయత్నాలు' అనే తీర్మానం చర్చానంతరం అంగీకరింపబడింది. కయ్యూరు కామ్రేడ్స్‌కు జోహారు లర్పిస్తూ మరియొక తీర్మానం అంగీకరింపబడింది. పిమ్మట 1943–44 సంవత్సరం బడ్జెటు అంగీకరించబడింది. మిగిలిన తీర్మానములు వర్కింగు కమిటీ చర్చలకు పంపబడ్డవి.

పిమ్మట 1943–44 సంవత్సరమునకు నూతనరాష్ట్ర సంఘకార్య నిర్వాహక వర్గము ఎన్నుకొనబడెను.

అధ్యక్షులు:—కడియాల గోపాలరావుగారు (బెజవాడ)
ప్రధానకార్యదర్శి:—నండూరి ప్రసాదరావుగారు (బెజవాడ)
సంయుక్తకార్యదర్శులు:—

(1) రాటకొండ నర్సింహారెడ్డిగారు (మదనపల్లి)
(2) ముక్కామల నాగభూషణంగారు (బెజవాడ)

సభ్యులు:-

(1) జొన్నలగడ్డ రామలింగయ్యగారు (విజయనగరం)
(2) చింతం సత్యనారాయణదాసుగారు (రాజమండ్రి)
(3) పేటేటి వెంకటరత్నంగారు (ఏలూరు)
(4) అ. వెం. శీ. రామారావుగారు (బెజవాడ)
(5) వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు (సత్తెనపల్లి)
(6) కొల్లా వెంకయ్యగారు (గుంటూరు)
(7) బస్వారెడ్డి శంకరయ్యగారు (నెల్లూరు)
(8) వై. బలరామమూర్తిగారు (మదనపల్లి)
(9) ఐ. సదాశివన్‌గారు (అనంతపురం)



(10) వారణాసి రామశాస్త్రిగారు (గిద్దలూరు)
(11) పురిమెట్ల వెంకట్రామప్పగారు (బళ్ళారి)

అఖిలభారత కిసాన్ కౌన్సిలుకు ఈ క్రింది సభ్యులు ఎన్నుకొనబడిరి.

(1) కడియాల గోపాలరావుగారు
(2) నండూరి ప్రసాదరావుగారు
(3) రాటకొండ నర్సింహారెడ్డిగారు
(4) ముక్కామల నాగభూషణంగారు
(5) కొల్లా వెంకయ్యగారు
(6) కనగాల కుటుంబరావుగారు
(7) రామినేని పిచ్చయ్యగారు
(8) బస్వారెడ్డి శంకరయ్యగారు
(9) పెన్మెత్స సూర్యనారాయణరాజుగారు
(10) ఐ. సదాశివన్‌గారు
(11) పేటేటి వెంకటరత్నంగారు

రాత్రి జిల్లాలప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రసమావేశములో చేయబడ్డ తీర్మానాలను తమతమ జిల్లాలలో ఎట్లు అమలుజర్పాలో ప్లానులువేసుకున్నారు. ఆహారసమస్యను పరిష్కరించుటకూ అధికాహారోత్పత్తిని గావించుటకూ, రాయలసీమ నెల్లూరు జిల్లాలకరువుపై ఆందోళన గావించుటకూ జిల్లా, తాలూకా గ్రామ రైతుసంఘాలను గట్టిపునాదులపై నిర్మించుటకూ స్పష్టమైన ప్లానులువేసుకొన్నారు.

---

ది 17-3-43 ఉదయం కార్యనిర్వాహకవర్గం ప్రథమ సమావేశం జరిగింది. సభ్యులు 15 మందిన్ని హాజరైనారు. నజరానాలు, ప్రాజెక్టులు, పంచాయితీలబిల్లు సాముదాయిక జరిమానాలు, నివేశనస్థలాలపై శిస్తులు, చిల్లరడబ్బులకరువు, స్టాండర్డుకొలతలు, తూనికలు, పొగాకుపన్ను, రాయలసీమనుండి పశువుల ఎగుమతులపై తీర్మానములు అంగీకరించబడినవి. రాబోవు సంవత్సరమునకు అఖిలభారత రైతుమహాసభను ఆంధ్రదేశమునకు ఆహ్వానించుటకు నిర్ణయించబడింది.

మొత్తం పై సమావేశం మిక్కిలి ఉత్సాహకరంగా జరిగింది. అనేకమంది సభ్యులు చర్చలలో పాల్గొని తమ అనుభవములను తెల్పుతూ అమూల్యములగు సలహాలను, సూచనలను ఇచ్చియున్నారు. రాష్ట్రమంతటనూ రైతు ఉద్యమమును

ఒకేస్థాయికి తెచ్చుటకు ప్రథమప్రయత్నంగా కరువునుగూర్చి పనిచేయుటకు రాయలసీమకు కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలనుండి 22 వర్కర్లను పంపుటకు ఏర్పాటు చేయబడింది. అందులకై రు 2000 లను వసూలుచేయుటకు జిల్లా సంఘలన్నియు వాగ్దానములు గావించినవి. సభ్యులందరున్నూ నూతనోత్సాహంతో కృషిచేయుటకు తిర్గివెళ్ళారు.

## రాష్ట్ర రైతుసంఘ నివేదిక 1942—43

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంయొక్క నిరుటి కార్యనిర్వాహకవర్గం రైతుసంఘ కార్యకలాపాన్ని సాగుటకు వీలులేకుండా సంఘాలను రద్దుచేయటంవల్ల అఖిలభారత కిసాన్ సభ ప్రధానకార్యదర్శి స్వామిసహజానంద సరస్వతి కామ్రేడ్ చలసాని వాసుదేవరావుని రాష్ట్ర రైతుసంఘ ఆర్గనైజరుగా నియమించినారు. అందుచే ఈనివేదికను ఆర్గనైజరు నివేదికగా సమర్పించవలసి వచ్చింది. నిరుటి జిల్లారైతు సంఘాలలో బాధ్యులైనవారే ఈసంవత్సరమున్నూ జిల్లా రైతుసంఘాల బాధ్యులుగా ఉండుటచే వారుపంపిన రిపోర్టుల నాధారంగాగొని ఈ నివేదికతయారుచేయబడినది.

## రాజకీయ ఆర్థిక కల్లోలం

గత సంవత్సరంలో రాజకీయ ఆర్థిక పరిస్థితులలో కల్గిన క్లిష్టపరిస్థితులనూ, ఆపరిస్థితులలో రైతుసంఘాల కృషిని కొంత సింహావలోకనం చేయవలసియున్నది.

రాష్ట్రసంఘం ఇదివరలో నజరానాలు, అటవీచట్టంలో మార్పులు, జమీందారీ విధానంరద్దు, రీశెటిల్మెంటురద్దు మున్నగు సమస్యలపై ఆందోళనజేస్తూ వచ్చింది. ఈ అన్ని విషయాలలోనూ పోరాటాలు జరగటం, రీశెటిల్మెంటు రేట్లను రద్దు చేయించలేకపోయినా ప్రతి సంవత్సరం రిమీషన్ ఇచ్చులాగున చేయటం, నజరానాలను వసూలుచేయకుండా వాయిదాలువేయించటం, పుల్లరిని తగ్గించటం అనేక జమీందారీలలో రైతులు కొన్ని హక్కులు సంపాదించటం లోపభూయిష్టమైనప్పటికీ రైతు రుణవిచారణకై చట్టంచేయబడటం, కొన్ని ప్రాజెక్టులు కట్టించటం జరిగింది. అత్యధిక సంఖ్యాకులుగా కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికలలో జయంపొందుటకు కూడా రైతుసంఘం విశేషమైన కృషినిజేసింది. ఇట్టి జయప్రదమైన కృషి జరిగినప్పటికిన్నీ నిర్మాణరీత్యాసంఘం బలపడలేదు; అన్నిజిల్లాలలోను బలమైన సంఘాలేర్పడి, కేంద్రసంఘంగా రాష్ట్రసంఘం పనిచేయటం జరగలేదు. ఈ నిర్మాణ బలహీనతయే గతసంవత్సరం ఆర్థిక, రాజకీయాలలో వచ్చిన సంక్షోభంలో రైతు సంఘం రయితులకు సరియగు నాయకత్వం వహించలేకపోయింది.



## ఈ దశలో రైతుసంఘాలు

భీటాలో జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభ నేటి యుద్ధసమయంలో రైతుసంఘా లవలంబించవలసిన వైఖరినిగూర్చి, కార్యక్రమాన్నిగూర్చి చక్కగా తెలియజేసింది. కాంగ్రెసు, ముస్లింలీగు, రైతుసంఘం, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ మున్నగు జాతీయ సంస్థలన్నియూ కలిసి జాతీయైక్యత నేర్పరచి ప్రజలకు ప్రాతినిధ్యం వహించు జాతీయప్రభుత్వాన్ని సాధించుటకు కృషిచేయవలసినదని ఈమహాసభ హెచ్చరించింది. వెనువెంటనే రైతులవలంబించవలసిన కార్యక్రమాన్ని గూడా ఈమహాసభ సూచించింది. జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పర్చుటకూ, ఆయుధ చట్టాన్ని ఉపసంహరించుటకూ ఆందోళన జరపమనీ, అధికాహారోత్పత్తికి పూనుకోమనీ, ప్రజారక్షణదళాలను ఏర్పర్చమనీ, విమానదాడిదక్షణలు, ప్రథమచికిత్స ఫాసిస్టు వ్యతిరేక ప్రచారాన్నిజేస్తూ రష్యా, చైనాలకు సహాయాన్ని చేయాలి అనే ఆందోళనను చేయమనీ దేశరక్షణకుగాను, రైతులను తయారుచేయమనీ నిర్మాణాత్మకమైన సూచనల నిచ్చింది. కాని మన రాష్ట్రంలో నిర్మాణ బలహీనతవల్ల ఈ సూచనలపై చెప్పుకోదగ్గ కృషిమాత్రం జరుగలేదు. అధికాహారోత్పత్తి విషయంలోమాత్రం కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో కొన్ని వేల ఎకరాల బంజరుభూములను సాగులోనికి తెప్పించటం జర్గింది. ప. గో. లో నిడమర్రు ము॥ గ్రామాలలోను గుంటూరు జిల్లాలో సంగంజాగర్లమూడి ము॥ గ్రామాలల్లోను ఈబంజరు సాగులు సమిష్టిగా చేయబడినవి. కృష్ణా, గుంటూరు, ప. గో. జిల్లాలలో కొన్నిప్రదేశాలలో ఈసాగుల విషయం రైతులకు వ్యవసాయకూలీలకు మధ్యతగాదాలురాగా శాంతియుతంగా పరిష్కారం చేయబడెను. ఈజిల్లాలలో ఎరువులకుగాను ప్రభుత్వంచే కొన్నిలక్షల రూపాయలను రైతులకు అప్పులుగా ఇప్పించుట జరిగింది. 'కె' విమానాశ్రయంవద్ద జయప్రదమైన కృషిజరిగింది. అచ్చటిజిల్లా తాలూకారైతుసంఘాలు విశేషమైనకృషిని జేసినఫలితంగా రైతులపైబడ్డ కేసులన్నీ ఉపసంహరించబడ్డాయి. కిరాయి దగా లేకుండా ఇవ్వబడింది. బాటలుసరిచేయబడి కిరాయి హెచ్చుచేయబడింది. ఎడ్లు బండ్లు నిలువడానికి పాకలువేయించబడ్డాయి. భూములకు పరిహారం ఇవ్వబడుతోంది. కూలీలకుకూలి హెచ్చుచేయబడి కలరావచ్చినపుడు చక్కటి వైద్యసదుపాయాలు చేయబడ్డాయి. ఈవిధంగా రైతుసంఘాలు నిర్మాణయుక్తంగా ఆజిల్లాలో పనిచేయుటచే బాగాబలపడ్డవి. కర్నూలుజిల్లాలో పంటలు పోయినప్పుడు ఆందోళనజరిగి [illegible]

2,50,000రూపాయల రెమీషన్ పొందబడింది. కృష్ణాజిల్లాలో 40000ఎ॥ల పైననూ గుంటూరుజిల్లాలో50000 ఎ॥ల పైననూ నజరానాలు వసూలుచేయుట ఆందోళనపై వాయిదావేయబడ్డది.ప.గో. కృష్ణాజిల్లాలలోవచ్చిన రైతువ్యవసాయకూలీలతగాదాలలో అనేకచోట్ల సామరస్యంతో పరిష్కరింపబడినవి. కృష్ణాజిల్లాభట్లపెనుమర్రు, కాటూరు వగై వగైరా గ్రామాలలోనూ ప.గో. జిల్లాలో పెదపాడు, చాటపర్రు, దెందులూరు, వగైరాగ్రామాలలోనూ బస్తాధాన్యంధర ననుసరించి కూలీలకుకూలినిచ్చుటచే రైతు-వ్యవసాయకూలీలమధ్య సామరస్యం ఏర్పడింది. చిత్తూరు జిల్లాలలో తిరుపతి ఎస్టేటులో రైతులు శెటిల్మెంటుకై తీవ్రమైన ఆందోళన చేశారు. అందుచే చివరకు శెటిల్మెంటు చేయించుటకు ఎస్టేటు అంగీకరించక తప్పినదికాదు. పుంగనూరు ఎస్టేటులో మేకల తీరువవిషయంలోకూడా విశేషమైన ఆందోళన జరిగింది. జమీందారువేసిన దావాలలో రైతులే గెలుపొందారు. అందుచే నేడు రైతులు చెల్లించవలసిన మేకలతీరువలో సుమారు రు 20000 లను చెల్లించుటను మానారు. కృష్ణాజిల్లాలో పంచదార మిల్లు కోర్కెపై చెరుకుపైరును నిల్వజేయగా ఆపైర్లెండిపోయినందున ఆ రైతులకు రు 22000 లు నష్టపరిహారం మిల్లుచే ఇప్పించబడింది. ఈవిధంగా స్థానికంగా రైతుసంఘాలు పనిజేస్తూవచ్చినవి.

ఈ పరిస్థితులలోనే రాజకీయపరిస్థితి క్రమక్రమంగా క్లిష్టతచెందుతూవచ్చింది క్రిప్సు ప్రతిపాదనలు దేశంలోని ప్రతిరాజకీయ పక్షముచేతనూ నిరాకరించబడ్డాయి. రాజకీయాలలో స్తబ్దత ఏర్పడింది. ఈ కాలంలోనే జాతీయప్రభుత్వాన్ని సాధించుటకై జాతీయైక్యత నేర్పర్చాలనియూ, దేశరక్షణ కార్యాలను బలపర్చాలనియూ భీటా అ. భా. కి. సభ సూచించింది. కాని సంఘనిర్మాణ లోపంవల్లనే ఈకృషి చెప్పుకోదగ్గట్లు జరుగలేదు. ఈ నిర్మాణ బలహీనతయే ఆగస్టు 9 సంక్షోభంలో రైతుసంఘాలు సరియగు పాత్రను నిర్వహించలేకపోయినాయి.

## రంగా గ్రూపు విచ్ఛిన్న ప్రయత్నాలు.

భీటాకాన్ఫరెన్సు ముందునుండి రంగాగారు అఖిలభారత కిసాన్‌సభనుండిచీలిపోయికాంగ్రెసు సోషలిస్టులు ఫార్వర్డుబ్లాకుతో కలియుటకు ప్రయత్నాలుచేయసాగారు. భీటా మహాసభకు పిమ్మట రైతుసంఘ కృషినిచేయక, అ. భా. కి. సభాపాలసీని అమలుజరుపక, సంఘములో ప్రతిష్టంభనము నేర్పరచజొచ్చారు. ప. గో. జిల్లాలో జిల్లారైతుసంఘ అధ్యక్ష కార్యదర్శులు జైలునుండి బైటకువచ్చిన పిమ్మట జిల్లా రైతుసంఘాన్ని పునర్నిర్మించుటకు పూనుకోగా అధికారమందున్న రంగాగ్రూపు



అనేక అడ్డంకులను కల్పించింది. జిల్లా జనరల్‌బాడీ మీటింగును జరిపి నూతనంగా కమిటీ నెన్నుకొని, సభ్యత్వఫారాలను అడుగుతే రాష్ట్రసంఘం ఇవ్వలేదు. పాత ఫారాలపైజేర్చి లీస్టులు డబ్బుపంపుతే తీసికొనలేదు. ఇదేవిధంగా తూర్పుగోదావరిలో జైలునుండి బైటకువచ్చిన జిల్లా రైతుసంఘ కార్యదర్శి ఇతర ముఖ్యులు వర్కర్ల మీటింగును ఏర్పాటుజేసి, రంగాగారిని రమ్మంటే రాలేదు. సభ్యత్వఫారాలను ఇవ్వలేదు. కడకు ఈ రెండు జిల్లాలలోనూ రైతు ఉద్యమంతో సంబంధములేని కొంత మందిని కలిపి ఆర్గనైజింగు కమిటీలంటూ ఏర్పాటుజేశారు. వాటిలో పూర్వపు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగాని, ఇతర ముఖ్యులుగాని లేరు. కడపజిల్లానుండి కొద్ది కాలం ఆలస్యంగా వచ్చినదనే నెపంతో 4000 కు పైగావున్న సభ్యత్వ ఫారాలను తీసికోలేదు. తూ. గో; ప, గో. జిల్లా ఆర్గనైజింగు కమిటీలు కోరినా రైతుసంఘ సభ్యత్వఫారాలను ఇవ్వలేదు. ఈ విధంగా రైతు ఉద్యమానికి ఆజిల్లాలలో అనేక విఘ్నాలు కల్పించారు. ఈ విచ్ఛిన్న ప్రయత్నాలవల్లనే ఆగష్టు 9 ప్రతిష్టంభనలో రైతుసంఘాలు సరియగు నాయకత్వం వహించలేకపోయినవి.

ఆగష్టు 9 ఘటనలు ప్రారంభంకాగానే అ. భా. కి. సభ ప్రధానకార్యదర్శి స్వామి సహజానంద సరస్వతి ఒక స్టేటుమెంటునిచ్చాడు. జాతీయనాయకుల నరెస్టు చేయుట ద్వారా ప్రభుత్వమే అల్లరులకు, విధ్వంసకచర్యలకు దారితీసిందన్నాడు.

ఈ అవకాశాన్ని తీసుకొని జపాను ఏజంట్లు విధ్వంసక కార్యాలను మరింత ప్రోత్సహిస్తున్నా రన్నాడు. ఈ విధ్వంసక చర్యలే అరికట్టబడకపోతే దేశరక్షణలు బలహీన పడుతాయనీ, శత్రుదాడికి మంచివీలు ఏర్పడుతుందనీ తెలియ జేశాడు. ఈ విషమావస్తనుండి బైటపడాలంటే ప్రజలందరూ విధ్వంసకచర్యలను ఆపాలనీ, విధ్వంస కారులను దూరంచేయాలనీ, జాతీయైక్యతనేర్పర్చి, జాతీయ నాయకుల విడుదలనూ జాతీయప్రభుత్వాన్ని సాధించాలని సూచించాడు. అనేక జిల్లాలలో రైతువర్కర్లు. కృష్ణాజిల్లా రైతుసంఘం కృషిజేసి, అనేక ప్రదేశాలలో విధ్వంస కార్యాలను ఆపగల్గారు. కాని రంగాగారి చీలికలవల్ల చేయగల్గినంతగా చేయలేకపోయారు.

## ఎందుకు రంగాగ్రూప్ రైతుఉద్యమాన్ని విడనాడింది?

అయినప్పటికీ నిర్మాణబలహీనతవల్లనూ, రంగాగ్రూపు విచ్ఛిన్నత వల్లనూ అనేక జిల్లాలలో విధ్వంసకచర్యలు జోరుగా సాగాయి. అ. భా. కి. సభపాలసీని సరిగా అమలులో పెట్టలేకపోయాం. రంగాగ్రూపువారు విధ్వంసకార్యక్రమాన్ని

అవలంబించి రైతుఉద్యమ విచ్ఛిన్నానికి బహిరంగంగా పూనుకున్నారు. అనేక జిల్లా తాలూకా రైతుసంఘాలు, రైతువర్కర్లూ సభ్యత్వఫారాలను పంపమని రిజష్టరు ఉత్తరాలు వ్రాసినా పంపలేదు. చివరకు ఈ సంవత్సరం సభ్యులను జేర్పించ దలచుకొనుటలేదని తెలియజేశారు. అందుపై అ. భా. కి. సభకు అప్పీళ్లువెళ్ళినవి. స్వామీజీ వ్రాసిననూ రాష్ట్రరైతు సంఘాధ్యక్షుడు సభ్యత్వఫారాలను పంపలేదు. అందుచే జిల్లా సంఘాలనే అచ్చువేయించుకోవలసినదిగా స్వామిజీ అధికారమిస్తూ ఆవిషయాన్ని రాష్ట్రసంఘానికి తెలియజేశాడు. ఈ లోగా ఈసంవత్సరం సభ్యులను జేర్చదలచుకోలేదనీ, పాత సంఘాన్నే కొత్తసంవత్సరంలోకూడా పనిచేయనీయమని రాష్ట్రసంఘాధ్యక్షుడు స్వామిజీనికోరాడు. కాని తనకట్టి అధికారము లేనందుననూ అవుసరం కన్పించనందుననూ స్వామిజీఆకోర్కెను నిరాకరించాడు. అందుచే రంగా గ్రూపువారుకినిసి చివరకు రైతుసంఘాలనే రద్దుచేయుటకు పూనుకున్నారు. రైతు సంఘాలను శాశ్వతంగా తమగుప్పెళ్ళలోనే ఉంచుకొను ఉద్దేశంతోనే ది 7-11-43న నిడుబ్రోలులో సమావేశమై అ. భా. కి. సభనుండి విడిపోవుటకున్నూ రైతుసంఘాలను రద్దుచేయుటకున్నూ అధికారమందున్న రంగాగ్రూపువారు నిశ్చయించారు.

ఒకవంక దేశమంతా అరాజకంలో మునిగియుంది. మరోవంక ఆహార సమస్య నానాటికీ తీవ్రమౌతూవున్నది. జపానుఫేసిస్టుల విమానాలు పవిత్ర భారత దేశంపై బాంబులవర్షం కురిపిస్తున్నాయి. రాయలసీమలో ఆహారసమస్యకుతోడు క్షామంకూడా సంభవించింది. ఇట్టి మహావిషమ తరుణంలో రైతుసంఘాలపై మహాభారవహమైన కర్తవ్యంపడ్డది. విధ్వంసకచర్యలను ఆపాలి; విమానదాడి రక్షణలు, ప్రధమచికిత్స, ప్రజారక్షణదళాలు ము॥ నిర్మించాలి. ఫేసిస్టుక్రూరుల నెదుర్కొనుటకై దేశరక్షణను బలపర్చాలి. ఆహారసమస్యను పరిష్కరించాలి. ఈకర్తవ్యాలను నిర్వహించాలంటే బలీయమైన రైతుసంఘాలు ఉండాలి. ఆందోళనస్థాయిలోనున్న ఉద్యమాన్ని కార్యరంగంలోకి తీసుకొనిపోయి నిర్మాణాన్ని బలపర్చాలి. ఈకర్తవ్యాలను నిర్వహించలేకనే రంగాగ్రూపువారు రైతుసంఘాలనే రద్దుచేయబూనుకున్నారు,

ఈ విధంగా రైతు ఉద్యమ విచ్ఛిన్నానికి పూనుకున్న రంగాగ్రూపువారు తమ వైఖరిని ఏవిధంగా సమర్థించుకుంటున్నారు? అ. భా. కి. సభ స్వాతంత్ర్యోద్యమానికీ, కాంగ్రెసుకూ ద్రోహంచేస్తూన్నదని ప్రచారం జేస్తున్నారు. అ. భా. కి. సభ పాలసీప్రకారం పనిచేయు వర్కర్లందరూ ప్రభుత్వ ఏజంట్లని దూషిస్తున్నారు. అరాజకచర్యలే దేశస్వాతంత్ర్యమార్గమని ప్రజలను నమ్మింపజూస్తున్నారు.



ఈవిధంగా తమపైబడిన కర్తవ్యాలను నెరవేర్చకుండా, రైతుసంఘాలను విధ్వంసం జేస్తూ, జాతీయోద్యమం పేరుతో తమ పలుకుబడిని నిలబెట్టుకోవాలని చూస్తున్నారు.

## ఆగస్టు 9 కి పిమ్మట రైతుసంఘాలు

రంగా గ్రూపువారు ఇట్టి రైతు ఉద్యమ విచ్ఛిన్న చర్యల నవలంభించుట వల్లనే ప్రభుత్వం రైతుసంఘాలపై దాడివెడలింది. అనేకమంది రైతువర్కర్లు అరెస్టుగావింపబడ్డారు. సభలు నిషేధింపబడ్డవి; అయినప్పటికిన్నీ అధైర్యంజెందక రైతువర్కర్లు రైతుఉద్యమాన్ని ముందుకు తీసికొనిపోదలచారు. ఈకాలంలోకూడా రైతుసంఘాలు బలంగా వుండి, రంగాగ్రూపువారి విచ్ఛిన్నత కవకాశమివ్వని ప్రదేశాలలో చక్కటి కృషిజరిగింది.

కృష్ణాజిల్లాలో రైతుసంఘం కృషిపై జిల్లాలో మొత్తం 30 కో ఆపరేటివ్ స్టోర్సు తెరువబడ్డాయి. కూచిపూడి ము॥గ్రామాలలో వర్తకులు సరకులను కంట్రోలు ధరలకు అమ్మునట్లున్ను, సరుకునుదాచకుండాను జేయబడ్డది, కాటూరు ము॥గ్రామాలలో కిరోసిన్‌రేషనింగును రైతువర్కర్లే సాగించారు. ఇదేవిధంగా గుంటూరు జిల్లా బాపట్లవగైరాగ్రామాలలోనూ, నెల్లూరుజిల్లా గూడూరువగైరా గ్రామాలలోనూ, కర్నూలుజిల్లావెలుగోడు, క్రిష్ణంశెట్టిపల్లెవగైరాగ్రామాలలోనురైతువర్కర్లే కిరోసిన్ పంపకమునకూ, సరకులను కంట్రోలు ధరలకమ్మించుటకూ కృషిజేశారు. కృష్ణాజిల్లాలో పెనాల్టీలను రద్దుచేయించటంలో కొంతకృషిజరిగింది. నామినల్ పెనాల్టీమాత్రమే బంజరుసాగులపై విధించబడింది. మిల్లులలో ధాన్యపుతూకంలో జరిగే అన్యాయాన్ని ఆందోళనచేసి రద్దుచేయించారు. గండిసాగులకు వాగునీటిసాగులకు శిస్తులనురద్దుచేయించారు. ఈస్టుబాంకు కెనాలునునవంబరు15నాటికికట్టివేయుగా ఆందోళన జరిపితెరిపించారు. రీమోడలింగుస్కీముక్రింద వేయబడ్డ 3 అంగుళాల తూములను అనేకచోట్ల తీసివేయించగల్గారు. మునగాలలో జమీందారులతో పోటీచేసిన 8 పంచాయితీ కోర్టులలోనూ గెలుపొంది, జమీందారుకు ఒక్కసీటుకూడా లేకుండాజేశారు. సెంట్రల్‌బాంకులో పాల్గొని సక్రమంగా పనిజరుగునట్లు చూస్తున్నారు. పట్టాభూములలోని నివేశనస్థలాలపై శిస్తును మాఫీచేయించుటకూ, సాముదాయిక జరిమానాలను రద్దుచేయించుటకూ అనేకవేల మహజర్లను పంపించారు. గుంటూరుజిల్లాలోకూడా పెనాల్టీలను రద్దుచేయించుటకూ, సరుకులను కంట్రోలు ధరలకమ్మించుటకూ కొంత కృషిజరిగింది. కర్నూలుజిల్లాలో ఫారెస్టుకేసుల విషయంలో కొంతకృషిజరిగింది. కరువుసమస్యపై ఆందోళన చేసినపిమ్మట కొన్ని కరువునివారణపనులు ప్రారంభించ

చెరుకుచర్ల గ్రామాలలో కో-ఆపరేటివు స్టోర్
బడ్డాయి. అవనిగడ్డ, వెలుగోడు, తెరిపించుటకు కృషిజేశారు. ఉయ్యాలవాడపల్లెగ్రామంలో రైతులు సంవత్స గ్రాసాన్ని నిల్వజేసికొనునట్లు చేయగల్గారు. విధ్వంసక కార్యాలలో పాల్గొన్న కొం మంది వర్కర్లకు అదెట్లు దేశస్వాతంత్ర్య మార్గంకాదో తెల్పి రైతుసంఘాలలో ప చేయునట్లు చేయగల్గారు.

ఆర్థికసంక్షోభం క్లిష్టమౌతూవున్నకొద్దీ రైతులు, వ్యవసాయకూలీలమధ్య కొన్నిచోట్ల సంఘర్షణలు హెచ్చినవి. రైతుసంఘ నిర్మాణం బలహీనంగావున్న ఉభయ గోదావరులలోనూ ఈ ఘర్షణ హెచ్చింది. ఆగష్టు 9 కి కొద్దిగా ముందున్న ఆగష్టు 9 సంఘటనలలోనూ ఈ ఘర్షణ పెరిగింది. దోపిడీలు జరుగుట, అనేక మంది కూలీవర్కర్లు, కూలీలు అరెస్టుచేయించబడుట జరిగింది. రైతులు స్వార్థ చింతతో ధాన్యాన్ని అమ్మకనూ, అప్పుగాకూడా ఇవ్వకనూ నిల్వజేయుటచే ఈ ఘర్షణ హెచ్చి ఇట్లు పరిణమించింది. కృష్ణా, గుంటూరుజిల్లాలలో రైతు ఉద్యమం బలంగా వుండుటచే, రైతులచే కూలీలకు న్యాయమగు కూలి నిప్పించుట, బంజరు భూముల నిప్పించుట ము॥ కనీసపుకోర్కెలను కొన్నింటని నెరవేర్చుటచే ఇట్టి ఘర్షణలు పెరగలేదు.

ఆగష్టు 9 సంక్షోభంలో రైతువర్కర్లు కొన్ని ప్రదేశాలలో విధ్వంసకచర్యల నాపుటకు పూనుకున్నారు. కృష్ణాజిల్లాలో అల్లరులు ప్రారంభంకాగానే రయితు సేవకులందరూ విధ్వంసకచర్యలు దేశస్వాతంత్ర్యమార్గం కాదని రయితుల ననేక ప్రదేశాలలో ఒప్పించి, అరాజక చర్యలు జరుగనీయకుండా ఆపారు. ఇట్లు ఆపుటకు ప్రయత్నించిన గుంటూరు, ప. గో. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలలో అనేకమంది రయితు వర్కర్లు ప్రభుత్వ నిర్బంధ విధానానికి బలియైనారు. అయిన ప్పటికిన్నీ అ. భా. కి. సభ సూచించిన జాతీయైక్యతా మార్గాన్ని అనుసరించి అన్ని జిల్లాలలోను రయితు వర్కర్లు కమ్యూనిస్టు పార్టీ, విద్యార్థి సంఘములతో కలిసి జాతీయైక్యతావారాన్ని దిగ్విజయంగా నడిపారు.

## రైతుసంఘ పునర్నిర్మాణం

దేశమందలి రాజకీయ, ఆర్థిక క్లిష్టపరిస్థితులలో రైతుసంఘాలిట్లు తమ కర్త వ్యాలను నెరవేర్చ ప్రయత్నిస్తూవున్న సమయంలోనే రంగాగ్రూపు రైతుసంఘాలను విడనాడింది. అందుచే అ. భా. కి. సభ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ చలసాని వాసుదేవ రావును రాష్ట్రరయితుసంఘమునకు ఆర్గనైజరుగా నియమించారు. అప్పటినుండీ



రయితుసంఘములను పునర్నిర్మించడానికి విశేషమైన కృషిజరిగింది. అప్పటికిరయితు సంఘ సభ్యులను జేర్చుటకు గడువు నెలరోజులుమాత్రమే యుండుటచే స్వామీజీ ఆంధ్రరాష్ట్రానికిమాత్రం మరొక 15 రోజులు అనగా జనవరి 15 వరకు సభ్యత్వ మును జేర్పించ గడువిచ్చారు. ఆర్గనైజరు వెంటనే సభ్యత్వఫారాలను అచ్చు వేయించి, అన్నిజిల్లాలకు కలిపి 1,10,000 ఫారాలను డిసెంబరు 20 నాటికి పంపారు. ఈవిధంగా ఒక్క నెలరోజులుమాత్రమే వ్యవధి యున్నప్పటికిన్ని రైతు వర్కర్లందరున్నూ మిక్కిలి ఉత్సాహంతోనూ, పట్టుదలతోనూ పనిజేసి అన్నిజిల్లాల లోనూ కలిపి 55677 మంది సభ్యులను జేర్పించారు. జిల్లాలవారీగా సభ్యత్వం ఇది: విశాఖ 567; తూ. గో 3000; ప. గో 4291, కృష్ణ 24807; గుంటూరు 11616; నెల్లూరు 5481; చిత్తూరు 2560; కడప 1280; కర్నూలు 1475; అనంతపురం 600. నిరుటి రాష్ట్రసంఘసభ్యత్వం 36993. అత్యధికంగాజేరిన సం॥లో షుమారు 70000. ఈ రంగాగ్రూపు ఫార్వర్డుబ్లాకు. తప్పుత్రోవన పోయే కొందరు కాంగ్రెసు వర్కర్లు తీవ్రంగావ్యతిరేకప్రచారం జేసినప్పటికిన్నీ, జమీన్ రైతుపత్రిక ఎంతో విషప్రచారాన్ని జేసినప్పటికిన్నీ ఈవిధంగా ఒక్కనెలలో 56000 మంది సభ్యులుగా రైతు సంఘాలలోజేరుట ఈ సంవత్సరం సభ్యులనుజేర్చు 'చెత్త కార్యక్రమమునకు' అవకా శంలేదనే రంగాగ్రూపు వాదనలకు గొడ్డలిపెట్టు అయింది.

## గాంధీజీ ఉపవాసం

ఈవిధంగా రైతుసంఘాలు పునర్నిర్మించబడుతూ కృషిజేస్తూవచ్చిన కాలం లోనే గాంధిజీ ఉపవాసం ప్రారంభమైంది. గాంధిజీలేఖలవల్ల రంగాగ్రూపువారి వాదనలలోని అసలురంగు బయటపడింది. విధ్వంసకచర్యలే స్వాతంత్ర్యమార్గమనీ విప్లవ పోరాటంలో పాల్గొనుటకు అనుభవం సంపాదించుటయనీ రంగాగ్రూపు చెప్పేవాదన గాంధిజీ విధ్వంసకచర్యలను ఖండించటముతో ఎగిరిపోయింది. పై పెచ్చు ఆహారసమస్యను పరిష్కరించవలసిన ప్రధానకర్తవ్యమునుగూర్చి గాంధిజీ తన లేఖలలో ఉదహరించాడు. దీనివల్ల అ. భా. కి. సభయొక్కపాలసీ ఎట్లు సరియైనదో తెలిసింది. ఈవిధంగా రంగాగ్రూపు వాదనలు నేలమట్టమైనవి. ఈ సమయంలో రైతుసంఘాల కర్తవ్యం. ఇతర ప్రజాసంస్థలతో కలిసి జాతీయైక్యత నేర్పర్చి గాంధిజీవిడుదలను సాధించుటా లేక గాంధిజీమరణంవల్ల దేశమంతా అరా జకజ్వాలలలో మండిపోయి దెబ్బకాచుకునే స్థితిలోవున్న శత్రువుకు వాడికి అవకా శాలు కల్పించుటాయన్నది. గాంధిజీవిడుదల సమస్యపై సర్వతోముఖమైన జాతి

యైక్యత నేర్పరచుటకు అవకాశం లభించింది. రయితువర్కర్లు వెంటనే ఇందుకు పూనుకొని రాష్ట్రమంతా అనేకవేల గ్రామాలుతిరిగి గాంధిజీవిడుదలకై మహజర్లు, పెల్లిగ్రాములు కుప్పించారు. అయినప్పటికీ నిర్మాణబలాన్ని గల్గియున్న రయితు సంఘాలు లేకపోయినబలహీనతవల్ల ఈ ఆందోళన నిర్మాణరూపాన్ని పొందలేక పోయింది. ఆహారసమస్యను పరిష్కరించుటకుగాని దేశరక్షణకు తోడ్పడే కార్యాలను చేయుటకుగాని రయితుసంఘాలు లేకపోవుటవల్ల వీలుకల్గలేదు.

## జిల్లాసంఘాల నిర్మాణం

ఈవిధంగా నిర్మాణయుతంగా లేకపోవటంవల్లనే రయితుసంఘాలు తమ పైబడ్డ కర్తవ్యాలను సరిగా నిర్వహించలేకపోయాయి. కాబట్టి గ్రామ తాలూకా జిల్లాసంఘాలనూ, రాష్ట్రసంఘాన్ని గట్టి పునాదులపై నిర్మించవలసిన అవసరం ప్రధానముగా కన్పించింది. అ. భా. కి. సభ నిబంధనావళి ప్రకారం జిల్లారయితు సంఘాలన్నియు ఫిబ్రవరి 20 వ తేదీలోగా ఏర్పడవలసియున్నది. అందుచే జిల్లా రయితుసంఘాల ఎన్నికల తేదీలు నిశ్చయించి పత్రికలలో ప్రకటింపబడెను. కాని ప్రజా ఉద్యమములనన్నిటిని నాశనంజేయ సంకల్పించుకొన్న నిరంకుశాధికారవర్గం ఈ కార్యక్రమమునకు అడ్డువేయదలచుకొన్నది. ప. గో. తూ. గో. విశాఖపట్నం జిల్లాలలో సభలు జరుగుచుండగా పోలీసులువచ్చి నిషేధాజ్ఞలు ప్రయోగించి చెదరగొట్టారు. విశాఖపట్నం జిల్లా రయితుసంఘం ఆర్గనైజరునూ, మరిముగ్గురనూ అరెస్టుచేశారు. కర్నూలుజిల్లాలో సభ జరుగుటకొక గంట ముందుగా సభ జరుగకూడదని నిషేధింపబడింది. ప. గో. జిల్లారయితుసంఘం తాలూకు యావత్తు రికార్డు సభ్యత్వ ఫారాలతోసహా, పోలీసులు స్వాధీనపర్చుకొని తిర్గి యింతవరకూ యివ్వలేదు. అయినప్పటికీ ఒక్క విశాఖపట్నం మినహా యితర అన్ని జిల్లాలలోనూ జిల్లాసంఘములేర్పడినవి. మొదట నిషేధింపబడిన జిల్లాలలో తదుపరిసభలు జరిగినవి. ఈజిల్లా సంఘసభలకుగూడా, ఒక్క కర్నూలు కడపలు మినహా అన్ని జిల్లాలలోనూ సభ్యులు విరివిగా వచ్చారు. అన్ని సభలలోనూ సభ్యులు తమ తమ ప్రాంతాలలోని పరిస్థితులనుగూర్చి రిపోర్టుల నిచ్చినపిమ్మట వెనువెంటనే జిల్లాలలో జరుపవలసిన కార్యక్రమమును వేసుకున్నారు. కృష్ణా,గుంటూరు, తూ.గో. చిత్తూరు జిల్లాలలో అప్పుడే కొన్ని తాలూకాసంఘములు, గ్రామసంఘములుకూడా ఏర్పడినవి. ఈ నెలాఖరుకు అన్ని జిల్లాలలోనూ తాలూకా గ్రామసంఘాల ఎన్నికలు పూర్తికాగలవు. అన్ని జిల్లాలున్నూ సభ్యులను ఇంకనూ విరివిగా జేర్పించుటకు



కోటాలను వేసుకున్నవి, మొత్తంమీద మే 1 నాటికి రాష్ట్రంలో 75000 సభ్యత్వం పూర్తిజేయుటకు నిశ్చయింపబడినది.

## లోటు పాట్లు

మొత్తంమీద నిరుడు నిర్మాణయుక్తంగా రాష్ట్రంమొత్తంమీద కృషి జరుగలేదనే చెప్పాలి. ఇందుకు గల లోటుపాట్లను గుర్తించి భవిష్యత్కార్యక్రమాన్ని ఏర్పరచుకొనుటకు మనం ప్రయత్నించాలి.

లోటుపాట్లను పరిశీలించడంలో ప్రధానంగా దృష్టికి తగులునది నిర్మాణలోపం. ఒక్క కృష్ణాజిలా రయితు సంఘంమినహా ఏ యితర జిలా రయితు సంఘమున్ను సరియైన నిర్మాణాన్ని కల్గియుండలేదు. విశాఖ, ఉభయగోదావరులు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిలా రయితు సంఘములు నిరుడు నామమాత్రమేగాని పని ఏమీ సాగలేదు. కొలదిగా సభ్యత్వమును జేర్చుటేగాని పిమ్మట తాలూకా, గ్రామ రయితు సంఘాల నేర్పర్చుట, ఆఫీసులను ఏర్పర్చి క్రమంగా పనిచేయుట, రిపోర్టులు పంపుట, దైనందిన సమస్యలపై క్రిందిసంఘాలకు సూచనలిచ్చుట ము॥ నిర్మాణయుక్తమైన కృషి ఏమీలేదు. ఏ కొలదిమంది వ్యక్తులో జిలారయితు సంఘంగా వ్యవహరించేవారు. గుంటూరు, చిత్తూరు, కడపజిలాలలో ఆఫీసులుండటం, కొన్ని తాలూకా సంఘాలేర్పడటంమాత్రం జరిగిందిగాని పైజిల్లాలలోవలెనే పుంగనూరు, తిరుపతి,రేపల్లె గుంటూరు తాలూకాలు మినహా ఇచ్చటనూ నిర్మాణయుక్తంగా కృషిజరుగలేదు. కృష్ణాజిల్లాలోమాత్రం ఒక తాలూకామినహా అన్ని తాలూకాలలోను గ్రామ, తాలూకాసంఘా లేర్పడటం ము॥ పని బాగానేజరిగింది; వెనుకబడ్డ తాలూకాల నభివృద్ధిపర్చుటకు ప్రయత్నాలు జరిగినవి. కాని రయితు సేవకుల రాజకీయాభివృద్ధికి స్తానికవర్కర్లను జిల్లాసమస్యల నర్థంజేసుకొని జిల్లా నాయకులు కాగలుగుటకు ఏమీ ప్రయత్నాలుచేయబడలేదు. ఈవిధంగా నిర్మాణాత్మకంగా అన్నిజిల్లాసంఘాలు (కృష్ణాజిల్లా మినహా) చాలాబలహీనంగా ఉన్నాయి.

మరొక లోటు సమస్యల నన్నిటిని కేవలం ఆర్థికదృష్టితోచూడటం, రాజకీయాలలో సరియైన దృక్పథంకల్గి వ్యవహరించలేకపోవటం. కాబట్టే ఆహారసమస్యను గూర్చి ఇంతవరకూ రయితుసంఘాలు ఎక్కువగా కృషిచేయకపోవటం; సాముదాయిక జరిమానాల విషయంలో కొద్ది ఆందోళనమినహా జోక్యం కల్గించుకోకపోవటం; కొద్ది ప్రదేశాలలో తప్ప మరెక్కడా దేశరక్షణ కవసరమైన విమానదాడి రక్షణలు, ప్రథమ చికిత్స ము॥విషయాలలో శ్రద్ధ కన్పరచకపోవటం జరిగింది. ఏవ

రకు అధికాహారోత్పత్తి విషయంలోకూడా కేవలం ఎక్కువపంటలు పండిస్తే ఎక్కువ డబ్బువస్తుంది అనే దృష్టితోనే చూడబడిందిగాని, నేడు దేశరక్షణకు ఏవిధంగా అదిముఖ్యమో గుర్తించబడనేలేదు. ఆహారసమస్యపై దోపిడీలు జరిగితే ప్రజల ఆస్థులకు నష్టంకల్గుతుందిఅనే దృష్టియేగాని ప్రజలలో వివిధతరగతులమధ్య అంతఃకలహాలుగాను, అందువల్ల ప్రజల ఐక్యత క్షీణించి జాతీయోద్యమం బలహీనపడుటేగాక, నిరంకుశాధికారవర్గం బలపడుతుందనీ శతృదాడికి అనుకూలమౌతుందనీ గుర్తించబడనేలేదు. మరీ ముఖ్యంగా ఈసమస్యపైననే ప్రజలనందరినీ ఐక్యపర్చి జాతీయప్రభుత్వాన్ని సాధించడానికి ఏవిధంగా అవకాశంగలదో,ఏవిధంగా నేటిరాజకీయ క్లిష్టపరిస్థితులనుండి దేశాన్ని బయటకీడ్చుటకు అవకాశంగలదో గుర్తించబడనేలేదు.. ఇందుచేతనే రాజకీయ కల్లోలంలో రయితుసంఘాలు తమ కర్తవ్యాన్ని నెరవేర్చలేకపోయాయి.

(ఈ పైరెండు ప్రధానలోపములను మనం సవరించుకొన వలసియున్నది)

## ప్రస్తుతమున్న సమస్యలు

ఈపైనిర్మాణసమస్యలతోబాటు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలున్నాయి. ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరుజిల్లాలలో రీశెటిల్‌మెంటు రేట్లను రద్దు చేయించుటకై కృషిజరుగవలసి యున్నది. తాత్కాలికంగా ఆరేట్లు రిమీషన్ ఇవ్వబడుతున్నా ప. గో. జిల్లాలో యుద్ధనిధిపేరుతో ఇది నిర్బంధంగా వసూలుచేయబడుతున్నది. కాబట్టి ఈ రీశెటిల్‌మెంటు రేట్లసమస్యను ఆజిల్లాలు తీసుకోవాలి. ప. గో. కృష్ణాజిలాలలో బుడమేటివరదలు, కొల్లేటిముంపునుగూర్చి ప్రాజెక్టులకై ఆందోళన జరుగవలసి యున్నది. బుడమేరు, తమ్మిలేరు, పోలవరం ప్రాజెక్టులు వెంటనేపూర్తిగావింప వలసిన అవుసరమున్నది. ఉభయగోదావరులలోను రయితు కూలీసామరస్యానికై విశేషంగా పాటుపడవలసియున్నది. నీటి ప్రపోర్షనల్ డిస్ఛార్జి విషయంలో తగాదా లేకుండాను ఉభయులకు నష్టంలేకుండాను ఉండుపద్ధతి నవలంబింపవలసి యున్నది. సర్కారులలో నజరానాలను రద్దుచేయించుటకై కృషి జరుగవలసియున్నది, ముఖ్యంగా కృష్ణాఈస్టు బాంకు కెనాల్ రయితులు గత 5 సం॥లనుండి సాగిస్తున్న ఆందోళనను మరింత ముందుకుకొనిపోవాలి. అందులకై ఈజిల్లాలన్నీ కలిసి సమిష్టి ఆందోళనను సాగించవలసియున్నది . ఈఅన్ని జిల్లాలలో అధికాహారోత్పత్తికిని, ఆహారసమస్యను పరిష్కరించుటకును వెంటనే పూనుకొంటూ రాయలసీమకు తోడ్పడుటకు ప్రయత్నాలు గావించాలి,



రాయలసీమలో ప్రధానమైన సమస్య కరువు. వెంటనే జిలారయితుసంఘము లన్నీ ఈసమస్యపై దృష్టిని కేంద్రీకరించాలి. దీనితోబాటు పుంగనూరు, తిరుపతి ఎస్టేట్ల సమస్యలను, ఫారెస్టు సమస్యలనుకూడా తీసుకోవాలి. అధికాహారోత్పత్తికిని వ్యాపారపంటలబదులు ఆహారపంటలను పండించుటకున్ను ఇచ్చట ప్రయత్నాలు గావింపవలసియున్నది.

## సూచనలు

మనల నెదుర్కొంటున్న సూచనలను సూక్ష్మంగా చర్చించాను. వీటిని పరిష్కరించుటకై కృషిజేయాలంటే ప్రధమంలో రయితుసంఘాలను నిర్మాయుక్తంగా పనిజేయించాలి. అందుకు యీ దిగువసూచనల నిచ్చుచున్నాను.

(1) రయితుసంఘాలలో సభ్యులను ఏడాదిపొడుగునా జేర్పిస్తూవుండాలి.

(2) యీ సం॥ సభ్యులను జేర్పించుటలో మనకు పరిచయమున్నచోట్లనూ మనం తిరిగి పనిచేయగలిగినచోట్లనూ మాత్రమే జేర్పించాలి.

(3) కృష్ణా, గుంటూరు జిలాలుమినహా అన్ని జిలాలలోను సభ్యులున్న చోట్లనలా గ్రామ, తాలూకారయితు సంఘాలేర్పర్చాలి. కృష్ణా గుంటూరులలో ఉన్న గ్రామ తాలూకాసంఘాలకు ఆఫీసులేర్పర్చి, అన్ని సంఘాలు పనిచేయునట్లు, రిపోర్టులు క్రింది సంఘాలనుండి తెప్పించుకొని పైసంఘాలకు పంపునట్లు చేయాలి.

(4) స్థానిక సమస్యలపైననూ, ఆహారసమస్యపైననూ కేంద్రీకరించవలెను. ఇందులకై ఇతర సంస్థలతోకలిసి, అవి లేనిచో వ్యవసాయకూలీల, దుకాణదారుల ప్రతినిధులతో కూడిన సమిష్టిగ్రామ ఆహార కమిటీల నేర్పాటుజేసి పనిజేయాలి. ఇందులకై రయితు కూలీ వర్తకయువకుల నందరనూ కల్పి ప్రజారక్షణ దళాలను ఏర్పర్చవలెను. ఆహార కమిటీలు చెప్పిన పనిని వీరుచేయుట, విధ్వంసకచర్యలు జరుగనీయకుండా చూచుట యీ వాలంటీర్లపని.

(5) పరిచయమున్నచోట్లనే సమస్యలపై కృషిని కేంద్రీకరించవలెను. ఇందులకై ప్రతిజిల్లా, తాలూకా రయితు సంఘాలు నిర్ణీత కార్యక్రమమును కోటాం పద్ధతిపై వేసుకొని పనిజేయాలి. (ఎవరెవరు ఎంతమంది సభ్యులను జేర్చాలి, ఎన్ని గ్రామరయితు సంఘాలను ఏర్పర్చాలి. ఏ ఏ ప్రాంతాలలో ఎవరుపనిచెయ్యాలి, రిపోర్టులు ఎన్నాళ్ళకు ఎట్లాపంపాలి, ఎవరు పై సంఘాలనుండి ఆప్రాంతాలకు వెళ్ళి తనిఖీచేస్తూవుండాలి, ఏ ఏ సమస్యలు తీసుకొని పనిచేయాలి, ఎన్ని ఆహార కమిటీలను, కరువుకమిటీలను ఏర్పర్చాలి, ఎంతమంది వాలంటీర్లనుజేర్చాలి, వాటి

రకు అధికాహారోత్పత్తి విషయంలోకూడా కేవలం ఎక్కువపంటలు పండిస్తే ఎక్కువ డబ్బువస్తుంది అనే దృష్టితోనే చూడబడిందిగాని, నేడు దేశరక్షణకు ఏవిధంగా అదిముఖ్యమో గుర్తించబడనేలేదు. ఆహారసమస్యపై దోపిడీలు జరిగితే ప్రజల ఆస్థులకు నష్టంకల్గుతుందిఅనే దృష్టియేగాని ప్రజలలో వివిధతరగతులమధ్య అంతఃకలహాలుగాను, అందువల్ల ప్రజల ఐక్యత క్షీణించి జాతీయోద్యమం బలహీనపడుటేగాక, నిరంకుశాధికారవర్గం బలపడుతుందనీ శత్రుదాడికి అనుకూలమౌతుందనీ గుర్తించబడనేలేదు. మరీ ముఖ్యంగా ఈసమస్యపైననే ప్రజలనందరినీ ఐక్యపర్చి జాతీయప్రభుత్వాన్ని సాధించడానికి ఏవిధంగా అవకాశంగలదో,ఏవిధంగా నేటిరాజకీయ క్లిష్టపరిస్థితులనుండి దేశాన్ని బయటకీడ్చుటకు అవకాశంగలదో గుర్తించబడనేలేదు. ఇందుచేతనే రాజకీయ కల్లోలంలో రయితుసంఘాలు తమ కర్తవ్యాన్ని నెరవేర్చలేకపోయాయి.

(ఈ పైరెండు ప్రధానలోపములను మనం సవరించుకొనవలసియున్నది)

## ప్రస్తుతమున్న సమస్యలు

ఈపైనిర్మాణసమస్యలతోబాటు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలున్నాయి. ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరుజిల్లాలలో రీశెటిల్‌మెంటు రేట్లను రద్దు చేయించుటకై కృషిజరుగవలసి యున్నది. తాత్కాలికంగా ఆరేట్లు రిమీషన్ ఇవ్వబడుతున్నా ప. గో. జిల్లాలో యుద్ధనిధిపేరుతో ఇది నిర్బంధంగా వసూలుచేయబడుతున్నది. కాబట్టి ఈ రీశెటిల్‌మెంటు రేట్లసమస్యను ఆజిల్లాలు తీసుకోవాలి. ప. గో. కృష్ణాజిలాలలో బుడమేటివరదలు, కొల్లేటిముంపునుగూర్చి ప్రాజెక్టులకై ఆందోళన జరుగవలసి యున్నది. బుడమేరు, తమ్మిలేరు, పోలవరం ప్రాజెక్టులు వెంటనేపూర్తిగావింప వలసిన అవసరమున్నది. ఉభయగోదావరులలోను రయితు కూలీసామరస్యానికై విశేషంగా పాటుపడవలసియున్నది. నీటి ప్రపోర్షనల్ డిస్చార్జి విషయంలో తగాదా లేకుండాను ఉభయులకు నష్టంలేకుండాను ఉండుపద్ధతి నవలంబింపవలసి యున్నది. సర్కారులలో నజరానాలను రద్దుచేయించుటకై కృషి జరుగవలసియున్నది, ముఖ్యంగా కృష్ణాఈస్టు బాంకు కెనాల్ రయితులు గత 5 సం॥లనుండి సాగిస్తున్న ఆందోళనను మరింత ముందుకుకొనిపోవాలి. అందులకై ఈజిల్లాలన్నీ కలిసి సమిష్టి ఆందోళనను సాగించవలసియున్నది . ఈఅన్ని జిల్లాలలో అధికాహారోత్పత్తికిని, ఆహారసమస్యను పరిష్కరించుటకును వెంటనే పూనుకొంటూ రాయలసీమకు తోడ్పడుటకు ప్రయత్నాలు గావించాలి,



రాయలసీమలో ప్రధానమైన సమస్య కరువు. వెంటనే జిలారయితుసంఘములన్నీ ఈసమస్యపై దృష్టిని కేంద్రీకరించాలి. దీనితోబాటు పుంగనూరు, తిరుపతి ఎస్టేట్ల సమస్యలను, ఫారెస్టు సమస్యలనుకూడా తీసుకోవాలి. అధికాహారోత్పత్తికిని వ్యాపారపంటలబదులు ఆహారపంటలను పండించుటకున్ను ఇచ్చట ప్రయత్నాలు గావింపవలసియున్నది.

## సూచనలు

మనల నెదుర్కొంటున్న సూచనలను సూక్ష్మంగా చర్చించాను. వీటిని పరిష్కరించుటకై కృషిజేయాలంటే ప్రథమంలో రయితుసంఘాలను నిర్మాయుక్తంగా పనిజేయించాలి. అందుకు యీ దిగువసూచనల నిచ్చుచున్నాను.

(1) రయితుసంఘాలలో సభ్యులను ఏడాదిపొడుగునా జేర్పిస్తూవుండాలి.

(2) యీ సం॥ సభ్యులను జేర్పించుటలో మనకు పరిచయమున్నచోట్లనూ మనం తిరిగి పనిచేయగలిగినచోట్లనూ మాత్రమే జేర్పించాలి.

(3) కష్ణా, గుంటూరు జిలాలుమినహా అన్ని జిలాలలోను సభ్యులున్నచోట్లనలా గ్రామ, తాలూకారయితు సంఘాలేర్పర్చాలి. కృష్ణా గుంటూరులలో ఉన్న గ్రామ తాలూకాసంఘాలకు ఆఫీసులేర్పర్చి, అన్ని సంఘాలు పనిచేయునట్లు, రిపోర్టులు క్రింది సంఘాలనుండి తెప్పించుకొని పైసంఘాలకు పంపునట్లు చేయాలి.

(4) స్థానిక సమస్యలపైననూ, ఆహారసమస్యపైననూ కేంద్రీకరించవలెను. ఇందులకై ఇతర సంస్థలతోకలిసి, అవి లేనిచో వ్యవసాయకూలీల, దుకాణదారుల ప్రతినిధులతో కూడిన సమిష్టిగ్రామ ఆహార కమిటీల నేర్పాటుజేసి పనిజేయాలి. ఇందులకై రయితు కూలీ వర్తకయువకుల నందరనూ కల్పి ప్రజారక్షణ దళాలను ఏర్పర్చవలెను. ఆహార కమిటీలు చెప్పిన పనిని వీరుచేయుట, విధ్వంసకచర్యలు జరుగనీయకుండా చూచుట యీ వాలంటీర్లపని.

(5) పరిచయమున్నచోట్లనే సమస్యలపై కృషిని కేంద్రీకరించవలెను. ఇందులకై ప్రతిజిల్లా, తాలూకా రయితు సంఘాలు నిర్ణీత కార్యక్రమమును కోటాల పద్ధతిపై వేసుకొని పనిజేయాలి. (ఎవరెవరు ఎంతమంది సభ్యులను జేర్చాలి, ఎన్ని గ్రామరయితు సంఘాలను ఏర్పర్చాలి. ఏ ఏ ప్రాంతాలలో ఎవరుపనిచెయ్యాలి, రిపోర్టులు ఎన్నాళ్ళకు ఎట్లాపంపాలి, ఎవరు పై సంఘాలనుండి ఆప్రాంతాలకు వెళ్ళి తనిఖీచేస్తూవుండాలి, ఏ ఏ సమస్యలు తీసుకొని పనిచేయాలి, ఎన్ని ఆహార కమిటీలను, కరువుకమిటీలను ఏర్పర్చాలి, ఎంతమంది వాలంటీర్లనుజేర్చాలి, వారికి

ఏ నిర్ణీతకార్యక్రమం ఇవ్వాలి, ఎన్నిఎకరాల బంజర్లను సాగులోకి కూతెచుట్బ ఎన్నిఎకరాలలో వ్యాపారపంటలను ఆహారపంటలుగా మార్చుటకూ ప్రయత్నించాలి; ఎన్ని ఎకరాలలో ఎక్కువకాలంలో పండు పంటలను మార్చి తక్కువకాలంలో పండు పంటలను వేయించుటకు ప్రయత్నించాలి, ము॥ కోటాలువేసుకోవాలి,)

(6) స్థానికవర్కర్లకు రయితుసమస్యలనుగూర్చి బోధించుటకు పాఠశాలలు నడపాలి. అందుకు ముందుగా రాష్ట్రసంఘమే ఒక రయితుఆర్గనైజర్ల స్కూలును నడపాలి.

(7) రయితుసంఘాలకూ, వ్యవసాయకూలీ సంఘాలకు అన్యోన్యతను ఏర్పర్చాలి. అందులకై వ్యవసాయ కూలీసంఘాలను రాష్ట్రరయితుసంఘానికి అనుబంధ సంస్థలుగా ఉండునట్లు చూడాలి.

యీసూచనలపై గనుక యీసంవత్సరం మనం కృషిచేసితిమా బలీయమైన రాష్ట్ర రయితుసంఘాన్ని నిర్మించగలమని నా విశ్వాసం. యీసమావేశం యీసూచనలనంగీకరించి ప్రతిజిల్లాకు కోటాలనిర్ణయించునని ఆశిస్తూ యీనివేదికను ముగించుచున్నాను.

## ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

ది 26–11–42 నుండి 14–3–43 వరకు జమలు.

| | |
|---|---|
| సభ్యత్వరుసుం | 870–1–6 |
| విశాఖపట్నం జిలారయితుసంఘం తాలూకు సభ్యత్వ రుసుం కోటా రాష్ట్రసంఘంవద్దనే వుంచినబాపతు | 24–5–3 |
| అప్పులు | 322–0–0 |
| | 1216–6–9 |

పన్నెండువందల పదహారురూపాయల ఆరుఅణాల తొమ్మిది పైసలుమాత్రం

నం॥ ప్రసాదరావుప్రాలు
(For Organiser)

15—3—43



## ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

ది 26–11–42 నుండి ది 14–3–43 వరకు ఖర్చులు

| | |
|---|---|
| ప్రయాణాలు | 43– 2–6 |
| స్టేషనరీ | [illegible]–9–0 |
| పోస్టేజీ | 35–10–9 |
| అ. భా. కి. సభకు సభ్యత్వకోటా | 297– 8–0 |
| ప్రింటింగు | 465– 8–0 |
| నిల్వ | 369– 0–6 |
| | 1216– 6–9 |

26 APR

పన్నెండువందల పదహారురూపాయల ఆరుఅణాల తొమ్మిదిపైసలుమాత్రం.

నం॥ ప్రసాదరావుప్రాలు
(For Organiser)

15—3—43

## సంతాప తీర్మానం

తమ జీవిత సర్వస్వాన్ని దేశసేవకొరకు అర్పించుతూ రయితులకైనందిన కష్టాలను పోగొట్టుటకై పాటుబడుతూ అకాలమృత్యువువాతబడిన రయితునాయకులు మేకా సత్యనారాయణ, నూకలపాటి వెంకటరమణారెడ్డిగార్ల మరణమునకు యీసభవారు తమ సంతాపమును తెలియజేస్తూ ఏ ఆశయాల సఫలీకృతము కొరకు ఆ కామ్రేడ్స్ ప్రాణాలర్పించారో ఆ ఆశయాల సిద్ధికొరకు శక్తివంచనలేకుండా పాటుబడ తామని యీసభవారు శపథం చేయుచున్నారు.

## కయ్యూరు కామ్రేడ్స్

చాలా చిన్నతనంలోనే రయితు సేవకులుగా, రయితు నాయకులుగాకూడా పేరు సంపాదించి ఆవుద్యమంలోనే అక్రమంగా ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురియై త్వరలోనే వురిస్థంభాలెక్కబోవుచున్న కయ్యూరు కామ్రేడ్సుకు యీసభవారి విప్లవాభి వందనాలు.

మృత్యువును త్వరలోనే ఎదుర్కొంటూ యీ కామ్రేడ్స్ మనదేశ ప్రజలకిచ్చిన అంతిమ సందేశాన్ని యీ సభవారు శిరసావహించి ఆచరణలో పెట్టెదమని ప్రతిజ్ఞను తీసికొనుచున్నారు.

## రాజకీయ తీర్మానం

జపాన్ దుండగీడులు భారతదేశంపై దురాక్రమణకు సన్నాహాలు చేస్తున్న
పుడు ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న జాతీయప్రభుత్వ మొక్కటే ప్రజానీకాన్నం
తటినీ సమీకరించి దేశరక్షణను జయప్రదంగా నెరవేర్చగలదు. బ్రిటిషుసామ్రాజ్య
వాదం భారతీయుల అనైక్యతను సాకుగాచూపుతూ జాతీయప్రభుత్వానికి అధి
కారం అప్పగించ నిరాకరించింది. బ్రిటిషుప్రభుత్వ మొండితనాన్నిచూచి నిస్పృహ
చెంది కాంగ్రెసు సత్యాగ్రహంవైపుకు మ్రొగ్గింది. కాని కాంగ్రెసుచేసిన బొంబాయి
తీర్మానం స్పష్టంగా తాము మిత్రరాజ్యాల విజయాన్నికోరుతామనీ, జయప్రదమైన
యుద్ధనిర్వహణకొరకే జాతీయప్రభుత్వం యివ్వమనీకోరింది. ప్రభుత్వంతో రాయ
బారాలకు మార్గాలను తెరచేవుంచింది.

అగష్టు 9వ తేదీన ప్రభుత్వం కాంగ్రెసు నాయకులను ఆకస్మికంగా నిర్బం
ధించడంవల్ల జాతీయాభిమానముగల ప్రజలు ఫాసిస్టు దాడిప్రమాదాన్ని మరచి
విధ్వంసక కార్యాలకు పురిగొల్పబడినారు. దేశభక్తులు దెబ్బకుదెబ్బ గొట్టాల
ఉద్రేకితులయ్యారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని జపాన్ ఏజెంట్లు, ఫార్వర్డ్
బ్లాకువారు అరాచకచర్యలు కాంగ్రెసుపేరున ప్రోత్సహించసాగారు. ప్రభుత్వ
తీవ్రమైన నిర్బంధవిధానంతో జపాను అనుకూలురనేపేరుతో జాతీయోద్యమాన్నే
ధ్వంసంచేయ పూనుకుంది. ప్రజలలో నిరుత్సాహం, ఉపేక్షభావాలు వ్యాపిం
జపాన్‌దాడికి అనుకూల పరిస్థితులు ఏర్పడినాయి.

ఈవిషమ పరిస్తితులలో అఖిలభారత రైతుసంఘము రైతులకు తగిన కార
క్రమంయిచ్చింది. కాని రైతుసంఘాలలో కాంగ్రెసు సోషలిష్టులు చీలికలు తేవడ
వల్ల బీహారు, యు. పి. రాష్ట్రాలలోనూ రంగాగ్రూపు విచ్ఛిన్న కార్యాలవల్ల ఆంధ్ర
రాష్ట్రములోనూ పైకార్యక్రమము తగినంతగా అమలు జరుగలేదు.

రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారంగాక తీవ్రమవుతున్న సమయంలో ఆహా
సమస్య పరిస్తితులను మరింత విషమరూపం దాల్చునట్లుచేస్తూంది.

ఆహారపదార్ధాలకొరత నేడు యావద్భారతదేశాన్ని కలవరపెట్టుతున్న ప్రధా
సమస్య. తిండి దొంగలు కష్టపడి పండించే రయితులవద్దనుండి ఆహారవస్తువుల
చౌకగాకొనిగూడ, ప్రభుత్వ కంట్రోలువిధానంలో ఉన్న లోటువలన, ధరల కంట్రో
లును త్రోసిపుచ్చి, అధిక లాభాలకు దొంగ మార్కెట్టులో అమ్ముతున్నారు.
పరిస్థితులు బీద ప్రజలను దోపిడీ మార్గాలవలంభించేటట్లు చేస్తున్నాయి. దేశం



అరాజకం వ్యాపించేపరిస్థితులు ఎర్పడినవి. ఆహారపదార్ధాల కొరతకుతోడు రాయల సీమలో, నెల్లూరుజిల్లాలో ఈ సంవత్సరం చాలినంత వర్షం లేకపోవుటవలన పంటలు పోయి, క్షామంగూడ వచ్చింది. బీదరయితులు, కూలీలు తిండిలేక అల్లల్లాడిపోతు న్నారు. మేతలేకపోవుటవలన ముందు సంవత్సరం వ్యవసాయం విషయం ఆలో చించకుండానే, చౌకధరలకు రయితులు పశువులను అమ్మివేస్తున్నారు, ఇందువల్ల రాయలసీమలో అప్పుడే దోపిడీలు ప్రారంభమయినాయి. ఈ ఆహారసమస్య త్వరగా పరిష్కరింపబడకపోతే, రయితులు కూలీలమధ్య, ప్రజలు దుకాణదారులమధ్య, ప్రజలుతిండి దొంగలమధ్య అంతర్యుద్ధాలు ఏర్పడి దేశం అరాజకంలో భస్మీపటలం అవుతుంది.

## పంచమాంగదళ కుతంత్రాలు

పంచమాంగదళం (ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టులు వగైరా) ఈకరువు పరిస్తితులను ఉపయోగించుకొని, అమాయక ప్రజలనుదోపిడీలకుపురిగొల్పుతున్నారు. వారు ఈవిధంగా తమ యజమానులైన జపాను సామ్రాజ్యవాదుల దాడికి అనుకూల పరిస్థితులను ఏర్పరుపజూస్తున్నారు. అరాజకమే దేశస్వాతంత్ర్యానికి మార్గమని దేశ భక్తులైన యువకులను మోసపుచ్చుతున్నారు. ఆంధ్రరాష్ట్రంలో రంగా గ్రూపువారు ఇంకనూ కాంగ్రెసుపేరిట జరిగిన అరాజకచర్యలే దేశస్వాతంత్ర్యానికి మార్గమని చెబుతూ రయితులను తప్పుత్రోవను తీసుకువెళ్ళ జూస్తున్నారు.

## గాంధీజీ విడుదల

గాంధీజీ తన ఉత్తరాలలో దేశరక్షణనుకుంటుపరిచే ఈవిధ్వంస కార్యాలవల్ల దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించలేమని స్పష్టపరిచాడు. ప్రస్తుతం దేశాన్ని ఆవ రించియున్న ఆహారపదార్ధాలకొరతను పరిష్కరించకపోతే దేశం అరాజకంలో తగలబడిపోతుందని చింతించాడు. సామ్రాజ్యవాద ప్రభుత్వం ప్రపంచప్రజల్లో కాంగ్రెసు, గాంధీజీ జపాను పంచమాంగదళమని సాగించుతున్న దుష్ప్రచారమునకు చావుదెబ్బకొట్టి, జాతీయ ప్రతిష్టంభన పరిష్కారానికై తన విడుదలకోసం భారత ప్రజలను, ప్రపంచప్రజలను మేల్కొల్పుటకై ఉపవాసం సాగించాడు. భారతప్రజల్లో తగినంత ఐక్యతలేకపోవుటవలన గాంధీజీని సామ్రాజ్యవాదుల ఇనుప పికిలినుండి బయటకు తీయలేకపోయాం. ఆంధ్రరాష్ట్రంలో రైతుఉద్యమంలో చీలికలు ఏర్పడుట వలన గాంధీజీవిడుదలకు రైతుజనసామాన్యాన్ని సమీకరించలేకపోయాం.

## ప్రభుత్వం చేతగానితనం

ప్రభుత్వం ఆహారపదార్థాల సమస్యను పరిష్కరించకపోవడం, గాంధీజీని విడుదల చేయకపోవడమేకాక, అమాయక ప్రజలమీద నిర్బంధవిధానాన్ని ఎక్కువ చేయడంద్వారా దేశంలో అరాజక పరిస్థితులు రావడానికి తోడ్పడుతుంది. ఈ విధంగా పంచమాంగ దళంవారి దుష్కృత్యాలకు దోహదమిస్తుంది.

## రెడ్ ఆర్మీ భారతదేశాన్ని ఫేసిస్టు అడకత్తెరనుండి కాపాడింది

రెడ్ ఆర్మీ నాజీ సేనలమీద దెబ్బమీద దెబ్బతీస్తూ వానిని నాశనంచేస్తున్నది. నాజీసేనలు కాకేసను పర్షియా బలూచిస్థానంగుండాను, జపానుసేనలు జర్మానుండి దాడిచేసి భారతదేశాన్ని అడకత్తెరలో నొక్కి వేయాలనే ఫేసిస్టురాజ్యాల కుట్ర భగ్నమయింది. ఫేసిస్టుకూటమి దెబ్బకాచుకునే స్థితికివచ్చింది. కాని ఆహారపదార్థాల సమస్య పరిష్కరింపబడకపోవుటవలన ఏర్పడే అరాజకం జపానుదాడికి ఎంతో అనుకూల పరిస్థితులను కల్పించుతుంది. కనుక జపానుదాడి రావడమా లేదా అనేది భారత ప్రజలమీద ఆధారపడిఉంది.

## గాంధీజీ విడుదలను ఐక్యకంఠంతో కోరాలి

ఆహార పదార్థాల సమస్యను పూర్తిగా జాతీయ ప్రభుత్వమే పరిష్కరించ గలుగుతుంది. ఫేసిస్టుకూటమి అడకత్తెరనుండి భారతదేశాన్ని కాపాడి, తద్వారా, జాతీయైక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి, వీర రెడ్ ఆర్మీ భారత ప్రజల కవకాశమిచ్చింది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, నేడు భారతప్రజలను ఐక్యపరచి గాంధీజీని విడుదల చేయించడమంటే, ఆహారసమస్యను పరిష్కరించ డానికి జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి ఒక పెద్ద అంగ ముందుకు వేశామన్న మాట. కనుక ఆంధ్రరైతులు ఐక్య కంఠంతో అఖిలభారత కిసానుసభ శాఖయైన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంయొక్క నాయకత్వంక్రింద గాంధీజీ విడుదలను కోరాలి. రంగాగ్రూపువారుగూడ తమ ప్రస్తుత పంథాను మార్చుకొని, రైతు ఉద్యమంలో చీలికలు కల్గించు తమ విచ్ఛిన్న ప్రయత్నాలను విడనాడి గాంధీజీ విడుదలకు గట్టి ప్రయత్నాలు చేస్తారని ఈ సభవారు ఆసిస్తున్నారు.

ఆహారసమస్యను పరిష్కరించడానికి, జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి, జాతీయైక్యతద్వారా గాంధీజీని విడుదల చేయించడమే నేడు మన నినాదం.



## కార్యక్రమం

(1) గాంధీజీ విడుదలకోసం వీలైనన్నిచోట్ల రైతుసంఘాలు సభలు జరిపి ఆందోళన చెయ్యాలి. వైస్రాయికి మహజర్లు పంపాలి.

(2) ప్రతిగ్రామంలోనూ రైతులు కూలీలు చిన్నదుకాణదార్లతో గూడిన ఆహారకమిటీలు వాలంటీరుదళాలు ఏర్పరచాలి.

(3) రైతులు రైతువర్కర్లు రైతుసంఘ రాజకీయపంథాను ప్రచారంచేసి, పంచమాంగదళంవారు వీరిని అరాజకచర్యల్లో దింపే అవకాశంలేకుండా చెయ్యాలి.

## ఆహారసమస్య

నేడు ప్రజల నెదుర్కొంటున్న సమస్యలలోకెల్ల ఆహారసమస్య ప్రధానమైనది. ఎప్పుడైనా కరువువచ్చేది. లేదా ధాన్యాలకొరత తాత్కాలికంగా ఏర్పడేది. కాని కరువు, కొరత రెండు కలిసి దేశాన్నంతను కలవరపెట్టినది యీ సమయంలోనే. పూర్వం కరువులువస్తే కొన్ని లక్షలమంది మాత్రం చనిపోయేవారు, ఈతిబాధలు ఏర్పడేవి. నేటి ఆహారసమస్య గనుక పరిష్కరింపబడకపోయెనా దేశములో దోపిడీలు, కొట్లాటలు ఫలితంగా అరాజకం; శత్రుదాడి మనకు సంప్రాప్తమౌతాయి. ఈ సమస్యను పరిష్కరించడము వల్లనే దేశంలోగల అన్ని సమస్యలను పరిష్కరించ గల్గుతాము. లేదా జపాను దాస్యానికి తల లొగ్గవలసివస్తుంది. ఆహారసమస్య మనకు ఏర్పరచిన మార్పులు రెండు ఇవే.

## కొన్ని వాదనలు

ధాన్యపు టోకువ్యాపారులు స్టాకులను దాచటంవల్లనే ఈ సమస్య ఏర్పడ్డదని ప్రభుత్వం సాకుచెప్పుతోంది. ప్రభుత్యం సైన్యావుసరాలకు మితిలేని ధాన్యమును అధికవెలలకు కొనటంవల్లనూ యితరదేశాలకు ఎగుమతులుచేస్తూ వుండటంవల్లను యీసమస్య ఏర్పడ్డదని చెపుతున్నారు. రెంటిలోను కొంతసత్యం లేకపోలేదు. కాని యీరెండింటికి కారణమైన మూలకారణ మింకొకటియున్నది. అదే ప్రభుత్వంయొక్క ధరలకంట్రోలు పాలసీ.

## నిజమైన కారణం

ఈనాడు యుద్ధంమధ్యన యున్నాము. కాని యీయుద్ధాన్ని కొనసాగించటానికి సామ్రాజ్యవాదంఎల్లప్పుడు అవలంభిస్తూవున్న వలసరాజ్యనీతివల్లనే ఈఆహార సమస్య ఏర్పడింది. మనదేశం ఎన్నడూ స్వయంపోషకంగాలేదు. బర్మా, సయాం

బియ్యం వస్తేనేగాని దేశానికి సరిపడ్డధాన్యం వుండేదికాదు. కాని ఆదేశాలు శత్రు ఆక్రమణక్రిందకు పోగానే ప్రభుత్వం దేశంలోనే అధిక ఆహారోత్పత్తికి పూనుకో వలసివచ్చింది. పరిశ్రమలను హెచ్చుచేయవలసింది. సరకులన్నింటికి ధరలను కంట్రోలుచేయవలసింది. సరకులన్నిటిని కమాండీరు చేయవలసినది. రేషనింగును అవలంభింపవలసినది. దేశంలో పంటలుపండు ప్రాంతాలనుండి పండని ప్రాంతాలకు ధాన్యాన్నిపంపుటకు రవాణాసౌకర్యాలు చేయవలసినది, మిలిటరీకి ప్రజలకు కావలి సిన ధాన్యాన్ని పంపకం చేయటంలో సమన్వయం కుదర్చవలసినది. కాని వీటిలో ప్రభుత్వం ముఖ్యమైనవాటిని చేయనేలేదు. చేసిన కంట్రోలుప్రయత్నం సమస్యను మరింత విషమింపజేసింది.

ప్రభుత్వం మరొకపాలసీ నవలంభించింది. ధరలు పెరుగుతే ప్రజలకొను గోలుశక్తి క్షీణించి సరుకును ఎక్కువకొనరు. అందువల్ల డిమాండుకు సప్లయికి సరిపోతుంది అన్న తప్పుడు వ్యాపారనీతిని అవలంభించింది. అందుచే ధరలను కంట్రోలుచేయక స్పెక్యులేషనువ్యాపారమునకూ (వాయిదాబేరం) దోపిడీలాభాలకు వీలు ఏర్పరచింది. సరకులధర విపరీతమౌటచే ప్రజలు ఎక్కువ కొనలేకపోగా బజారులో మిగిలేది. ప్రభుత్వం సైన్యాధికారులుకూడ పోటీగా విపరీతధరలకు ధాన్యాన్ని కొనుటచే ధరలుమరీహెచ్చి ప్రజలసలే కొనలేకపోయారు. చివరకు ప్రజల ఆందోళన మిన్నుముట్టుసరికి కిరోసిన్, పంచదార, కాగితం, అగ్గిపెట్టెలు మొదలగు సరకులకుమాత్రమే కంట్రోలుచేసినారు.

## కంట్రోలు తతంగం

ప్రభుత్వం యీసరకులను కంట్రోలు చేసిందేగాని వాటి సప్లయిమార్గాలను చూపించలేదు. రేషనింగును అమలుజరపలేదు. అందుచే వున్న సరుకునంతను షాహుకార్లు కంట్రోలు ధరలకమ్మక అధిక ధరలకు రహస్య వ్యాపారాన్ని సాగిం చారు. యీవిధంగా దేశమంతా ఒక పెద్ద దొంగ మార్కెటు అయిపోయింది. నీతిపరులైన వర్తకులుకూడా తప్పనిసరిగా యీ దొంగవ్యాపారాన్ని సాగించవలసిన పరిస్థితులు కల్గాయి.

కంట్రోలులోనూ మరొకటున్నది. తయారైన సరుకుకు ధరను కంట్రోలు చేసి ముడిసరుకును కంట్రోలుచేయలేదు. అందువల్లనే పంచదారధర నిర్ణయింప బడినా చెరుకు, బెల్లం, పటికబెల్లములధర కంట్రోలు చేయబడకపోవుటచే చెరకుకు ధరలు యితర సరుకులతోబాటు పెరగకపోయినవి. తక్కువ ధరలకు చెరకునుకొని



బెల్లము పటికబెల్లమును తయారుచేయు వర్తకులు అధికలాభాలను పొందుతూఉన్నా చెరుకుపంట దార్లకు అవిధంగా నష్టమేవచ్చింది. కాబట్టి యీప్రస్తుత కంట్రోలు విధానమువల్ల బాగుపడేది కొంతమంది టోకువ్యాపారులు, దెబ్బతినేది చిన్నదుకాణ దార్లు, రైతులు కూలీలు.

## రవాణా సౌకర్యాలు

వీటికి తోడు ధాన్యాలకుగల రవాణా ఇబ్బందులు సమస్యను మరింత క్లిష్ట మొనర్చినవి. పండినప్రదేశమునుండి యితరచోట్ల కెగుమతిచేయుటకు రైల్వేలలో వాగన్లసప్లయి తక్కువ. మిలిటరీ సప్లయిలకే ప్రాధాన్యత. అన్నిజిల్లాలలోను జిల్లాల మధ్య ఎగుమతి దిగుమతులు నిషేధింపబడినాయి. కడప మొదలగు జిల్లాలలో గ్రామాలమధ్యగూడ ఎగుమతి, దిగుమతులు నిషేధింపబడ్డాయి. ఇందువల్ల పండిన ప్రాంతంనుండి పండని ప్రాంతానికిగాని, పొలం ఒకచోటవుండి మరొకచోట కాపుర ముండు ఆసామికిగాని ధాన్యాన్ని తెప్పించుకొనుట అసాధ్యమైపోతూంది.

(1) ఆ రవాణా విషయాల్లో ఆహారవస్తువులు కొనడములో మిలిటరీ, సివిలు ప్రభుత్వానికి మధ్య తగు ఏర్పాట్లు లేనందున వస్తురవాణా వాగిన్లు నిరుపయోగంగా స్టేషన్లలో వుండడము, అనవసరముగా తిరగడము జరుగుతూ ప్రజల అవసరాలు తీర్చలేకపోతున్నాయి.

(2) ఆహార వస్తువులమీద దేశమంతటా ఒక కంట్రోలువిధానము లేక యేజిల్లాకాజిల్లా ఏర్పాట్లు చేసుకొనుటచే అరాచక పరిస్థితులేర్పడినాయి.

## మిలిటరీ కొనుగోలు

దేశంలో సైన్యావుసరాలకుగాను సివిలు ప్రభుత్వానికి తెలియకుండానే ధాన్యం కొనబడుతోంది. ఎంతధాన్యం కొనబడుతూందో, ఎంతధరలకు కొనబడుతూందో లెక్కాజమా లేవు. ప్రతిజిల్లాలోను ధాన్యపు కొనుగోలు అధికారులు నియమింప బడ్డారు. కాని అందువల్ల లంచగొండితనం ఎక్కువగుటయే గాని ఫలితంశూన్యం. ప్రభుత్వానికి కావలసిన సప్లయిలు మాత్రము వారుచూస్తున్నారు. గాని ప్రజావసు రాలను గమనించడములేదు. పైగా పంటల తరుణంలోనే వారు అధిక ధరలకు సరకులను కొనడంవలన నేడు ధాన్యపుధరలు, కాయధాన్యాల ధరలు పుస్తెత్తుగా లేచిపోయినవి.

## కమాండీరింగు - రేషనింగు

ప్రభుత్వం యీనాడు మరొకపద్ధతి నవలంబించుచున్నది. పర్చేజింగు కమిటీ ద్వారా ధాన్యాన్ని జబర్దస్తీగా కొనడం జరుగుతున్నది. ఇందుకు అధికధరలను కూడ యిస్తున్నది, యిందువల్ల స్పెక్యులేషన్ ప్రోత్సహింపబడి పంటలుపండే గ్రామాలలోనేగాక రాయలసీమలో కరువు మరింత తీవ్రరూపం దాలుస్తూంది. రేష నింగు ప్రభుత్వయంత్రంద్వారానే జరుగుతే, కంట్రోలువలెనే రేషనింగుకూడా యీ సమస్యను మరింత క్లిష్టము చేయగలదు.

యీవిధముగా ప్రభుత్వంయొక్క అవకతవకధరల కంట్రోలు విధానమే నేటి ఆహారసమస్యకు దారితీసింది. దీనికితోడు వర్షాలుపోయినందువల్ల రాయలసీమలో కరువొకటి దాపరించి సమస్యను మరీక్లిష్ట మొనర్చింది.

## రాజకీయ సమస్యతోగల సంబంధం

ప్రభుత్వం యీనాడు జరుగుతూన్న యుద్ధాన్ని పూర్తిగా తన సామ్రాజ్యవాద నీతితోనే నడప సంకల్పించుకొన్నది. ఆవిధానమే రాజకీయాలలో ఆగష్టు 9 కి పిమ్మట బయలుదేరిన సంక్షోభానికి కారణంగాను, ఆర్థికవిషయములలో ఆహార సమస్యకు కారణంగాను పరిణమించింది.

ఈయుద్ధాన్ని ప్రపంచప్రజలందరితో కలిసి జయప్రదముగా నిర్వహించాలంటే యుద్ధనిర్వహణపైప్రజలపెత్తనం అవుసరం. అందులకు ప్రజల విశ్వాసాన్ని చూ గొన్నజాతీయప్రభుత్వం అవుసరం. జాతీయప్రభుత్వమే దేశమందలి సర్వశక్తులను సర్వసంపదలను సమీకరించి యుద్ధకృషినిజయప్రదంగా సాగించగలదు. అట్టిజాతీయ ప్రభుత్వాన్నిఏర్పర్చి అధికారాన్ని హస్తగతం చేయకపోవడం ఫలితంగానే, దేశంలో ఆగస్టు 9 పిమ్మట సంక్షోభానికి కారణమైనది.

ఆవిధంగానే జాతీయప్రభుత్వమున్ననే దేశమందలి సర్వసంపదలను సమీక రించగల్గేది. రేషనింగును అమలు జరుపుటకు కంట్రోలును జయప్రదమగునట్లు అజమాయిషీచేయుటకునూ అధికాహారోత్పత్తిని జయప్రదంగా సాగించగల్గుటకున్నూ పరిశ్రమలను వృద్ధిపొందించుటకున్నూ జాతీయ ఆర్థికవిధానం అవుసరం. జాతీయ ప్రభుత్వమేదాన్ని అనుసరించగలదు. కాని సామ్రాజ్యవాద ఆర్థికనీతినే ప్రభుత్వ అవలంభించుటచే ఆర్థికంగా ఆహారసమస్య ఏర్పడ్డది. కాబట్టి నేటి రాజకీయ ఆహారసమస్యలు పరిష్కరించబడవలెనంటే జాతీయప్రభుత్వము ఏర్పడాలి.



## ఆహారసమస్యవల్ల కలిగే దుష్ఫలితాలు

ఈ సమస్యను పరిష్కరించకపోవుటవల్ల చాలా అనర్థాలు సంభవిస్తున్నాయి. దేశంలో దోపిడీలు, కొట్లాటలు హెచ్చవుతున్నాయి. యిందువల్ల ప్రజలలో రైతులు కూలీలు చిన్న దుకాణదార్లు టోకు వ్యాపారులు పట్టణవాసులు గ్రామస్థులు బీదలు ధనికులు, ఒకరికొకరు ఎదురుగా నిలబడియున్నారు. శతృవు దెబ్బ కాచుకొనేస్థితిలో వున్న ఇప్పుడే జయప్రదమైన తిరుగుదాడినిచేయడానికి దేశంలో ప్రజలందరూ ఏకమై పూనుకోవలసిన ఈ తరుణంలోనే యీసమస్యపై భయంకరమైన అరాచకము వ్యాపించుటకు అవకాశాలున్నాయని దేశంలో యీ అరాజకమేగనుక వ్యాపిస్తే అత్మరక్షణలోపడ్డ జపానుఫాసిస్టులు దేశంపైదాడిచేయుటకు అవకాశం కలగగలదు. కాబట్టి దేశంలో అరాజకం వ్యాపించకుండా జాతీయైక్యత ఏర్పడుటకూ శత్రువుపై జయప్రదమైన తిరుగుదాడిని సాగించుటకూ యీసమస్యను మనము వెంటనే పరిష్కరించాలి.

## ఆహారసమస్యవల్ల కల్గిన సదవకాశాలు

పైనజెప్పిన ప్రమాదాలతోబాటు సదవకాశాలుకూడా వున్నాయి. యీ సమస్యను పరిష్కరించుటకు జాతీయప్రభుత్వమే సమర్థమైనది. అట్టి జాతీయప్రభుత్వాన్ని యేర్పరచుటకుగాను సర్వతోముఖమైన జాతీయైక్యతను యీసమస్యద్వారా ఏర్పర్చ గలము.

దేశమందలి ప్రతి ఒక్కడూ హిందూ, ముస్లిం, రైతు, కూలీ, వ్యాపారస్తుడూ, కొనుగోలుదారుడూ, బీద, ధనికుడు, జమీందారులను యీసమస్యపై సమీకరించుట నేడు బహుసులభం. వీరినందరినీ యీ విధంగా సమీకరించుటవలననే పరస్పరం గల ద్వేషాలు అనుమానాలు తొలగగలవు. కాంగ్రెసు లీగు ఏకాభిప్రాయంకు వచ్చుటకు అవకాశంగలదు. జాతీయైక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించుకొనుటకు మంచి వీలు ఏర్పడగలదు.

దేశంలో గల అన్ని సంస్థలు, పార్టీలు యీసమస్యపై ఏకమౌతున్నారు. ముస్లింలీగు, హిందూమహాసభ, రయితుసంఘాలు, కార్మిక సంఘాలు, కమ్యూనిస్టుపార్టీ, వ్యాపారసంస్థలు యీసమస్యపై దగ్గరకు వస్తున్నాయి. గాంధిజీ వుత్తరాం వలన విధ్వంసక చర్యలనుండి విరమించుకొని కాంగ్రెస్‌వాదులుకూడ యీ సమస్యను పరిష్కరించుటకు సహకారంచేస్తున్నారు. కాబట్టి నేటి రాజకీయ సంక్షోభమునుండి

దేశాన్ని తొలగించి, జాతీయప్రభుత్వాన్ని సాధించుటకు కావలసిన జాతీయైక్యతను ఏర్పరుచుటకు యీ ఆహారసమస్య చక్కనిఅవకాశాన్ని కలిగిస్తున్నది.

## పరిష్కార మార్గంకై డిమాండ్సు

యీ సమస్య పూర్తి పరిష్కార మార్గానికి యీ క్రింది కోర్కెలు నెరవేర్చబడాలి.

(1) ఆహారపదార్థాలు ప్రజాసామాన్యం కొనుగోలుశక్తికి అందుబాటులో వుండునట్లు ధరలను కంట్రోలుగావించి ప్రభుత్వం ఆధరలు హెచ్చకుండా చేస్తూ వుండాలి, ఆహారపదార్థాలతోబాటు తదితర జీవితావుసర వస్తువులయొక్క వ్యవసాయమునకు కావలసినవస్తువులయొక్క ధరలుకూడ కంట్రోలుచేయబడాలి. (అనగా వ్యవసాయపనిముట్లు, బట్టలు, కిరసనాయిలు వగైరా.)

(2) ప్రజలకుఅమ్మడానికి వుద్దేశించబడిన ఆహారపదార్థాలు తదితర జీవితావుసరవస్తువుల స్టాకులనుబట్టి బహిరంగమైన గిడ్డంగులలో నిల్వచేయించాలి. వీటిపై తనిఖీచేయడానికి స్థానికంగా ఏర్పడే ఆహారకమిటీలకు పెత్తనముండాలి.

(3) రయితులు పండించేపంటలకు సామాన్యముగా వస్తువులధరలు పెంపుదలనుబట్టి సగటునకనీసధరలు నిర్ణయించి ఆధరలునిలకడగా వుండునట్లు చూడాలి.

(4) కంట్రోలుధరలకు ఆహారపదార్థాలను తదితర జీవితావుసర వస్తువులను అమ్మేచౌకఅంగళ్ళను విరివిగా ఏర్పాటుచేయాలి. వీటిపై తనిఖీఅధికారం ఆహారకమిటీల కుండాలి.

(5) జీవితపరిమాణాన్ని అనుసరించి కూలీలకు కరువుభత్యం యివ్వాలి.

(6) వస్తువులు కొలమానంతో సప్లయిచేసి తూకంతో అమ్మకంచేయుటగాని తూకంతో సప్లయిచేసి కొలతతో అమ్మకము చేయుటగాని మానివేసి కొలతతో సప్లయిచేస్తే కొలతతోనున్నూ తూకంతో సప్లయిచేస్తే తూకంలోనున్నూ అమ్మకం చేయించాలి.

(7) జీవితావుసరవస్తువులు ప్రజల కందరకూ లభ్యమగుటకు గాను రేషనింగును అమలుపెట్టాలి. దీనిని అమలులోబెట్టుటకై స్థానిక ఆహారకమిటీల సహాయాన్ని తప్పక ప్రభుత్వం తీసుకోవాలి.

(8) అప్పులమారిటోరియం, శిస్తుల రిమిషన్‌యివ్వాలి. పరపతి సౌకర్యాల నెక్కువచేయాలి.

(9) రాయలసీమలోని ప్రాజెక్టులన్నింటిని వెంటనే నిర్మించాలి.



(10) డెల్టాప్రాంతాలనుండి ఎగుమతిఅయ్యే ధాన్యం రాయలసీమకు పంపబడుటకు ఎక్కువ అవకాశమివ్వాలి.

(11) పంటలుపండు ప్రాంతాలలో అచ్చటి ప్రజలకు కావలసిన ధాన్యంకన్న ఎక్కువగావున్న పంటలను ఆహారకమిటీలద్వారా ప్రభుత్వమే కొని ఆహారపదార్థాలు కావలసిన ప్రాంతాలకు ఎగుమతిచేయాలి.

## రైతుల కర్తవ్యము

ప్రభుత్వం యీకోర్కెలు నెరవేరుస్తుందని కనిపెట్టుకొని కూర్చొనుటవల్ల ప్రయోజనంలేదు. ప్రజాఐక్యత, చొరవలేనిదే ప్రభుత్వం వినాశకరమైన తన విధానాన్నే అవలంభిస్తుంది. అందుచే వెంటనే రైతులందరూ యీక్రింది కార్యక్రమాన్ని నెరవేర్చాలి.

(1) ప్రతిగ్రామంలోను వ్యవసాయకూలీలు, వర్తకులు, చేతిపనులవారు, పంచాయతీబోర్డు, పలుప్రజాసంఘాల ప్రతినిధులతో కూడిన ఆహార కమిటీలను ఏర్పరచాలి.

(2) ప్రజారక్షణ దళాలను ఏర్పరచాలి.

(3) డెల్టాగ్రామాలలో యీకమిటీలు వెంటనే చేయవలసినపనులు.

(అ) ప్రతిగ్రామంలోను ప్రతికుటుంబమునకూ తనపై ఆధారపడి జీవించువారికి సంవత్సర గ్రాసాన్ని నిలువజేసుకోమని హెచ్చరించాలి.

(ఆ) గ్రామ సమిష్టి వుపయోగమునిమిత్తం నిల్వజేసేందుకు ధాన్యాన్ని ప్రోగుచేయాలి. విరాళాలుగాను, అప్పులుగాను ఆ ధాన్యాన్ని ప్రోగుచేయవచ్చు. ఆ ధాన్యాన్ని ఆహారకమిటీల అధీనములో వుంచాలి.

(ఇ) గ్రామానికి కావలసిన కిరోసిన్, పంచదార, అగ్గిపెట్టెలు, కాగితం, బట్టలు, కాయధాన్యాలు, వ్యవసాయపు పనిముట్లు ఎంతెంత కావాలో ఏవస్తువు కావస్తువు లెక్కలను తయారుచేయాలి.

(ఈ) గ్రామమందలి కుటుంబాల సంఖ్యను, కుటుంబ సభ్యుల సంఖ్యను, యిండ్లసంఖ్యను బేరీజులవారీగా తయారుచేయాలి.

(ఉ) గ్రామములో కుటుంబాలవారీగా అప్పుల లెక్కలను తయారుచేయాలి.

(ఊ) కుటుంబాలవారీగా పరపతిని గూర్చి లెక్కలు తయారుచేయాలి.

(ఋ) అధికాహారోత్పత్తికి రైతులచే కృషిచేయించాలి.

(ౠ) చిన్నదుకాణదార్లు దోపిడీలాభాల కమ్మకుండా కట్టుదిట్టాలుచేయాలి.

(ఋ) చిన్నదుకాణదార్లకు సరుకు కంట్రోలుధరలకు సప్లయిఅగునట్లు ప్రభుత్వంపై ఒత్తిడితేవాలి.

(ౠ) తక్కువగావున్న జీవితావసర వస్తువులకు ఆహారకమిటీకి రేషనింగు నేర్పాటుచేసి వలంటీర్లచే అమలు జరిపించాలి॥ యిందుకు దుకాణదార్ల నొప్పించాలి.

(4) మెట్టగ్రామాలలో యీక్రింది విధముగా పనిచేయాలి:—

(అ) గ్రామాలలో పండినపంటలను గ్రామానికి సరిపోవునవి నిల్వచేయించాలి. పెద్దరైతులు అమ్మివేయకుండా వుండునట్లు ఒప్పించాలి.

(ఆ) గ్రామానికి యింకెంతధాన్యం తదితర జీవితావసరవస్తువులు కావాలో కుటుంబవారీగా లెక్కలువేయాలి. ఆధాన్యం సప్లయిఅగునట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

(ఇ) ఎవ్వరూ ధాన్యాన్నిదాచకుండా ఉండునట్లు ఒప్పించాలి.

(ఈ) అన్నిపదార్థాలకు రేషనింగును ప్రవేశపెట్టాలి. యిందులకు ఆహార కమిటీలే పూనుకోవాలి.

(ఉ) వ్యాపారపంటల బదులు ఆహారపంటల నెక్కువ పండించునట్లు ప్రోత్సహించాలి. (రాయలసీమలో కూడా ఇదేవిధముగా చేయాలి)

కాని మెట్టప్రాంతాలలోనూ ముఖ్యంగా కరువు ప్రాంతాలలోను బయటనుండి దిగుమతులున్ననేగాని, ప్రభుత్వం సహాయము చేసిననేగాని యీసమస్యపూర్తిగా పరిష్కరింపబడజాలదు. అందు వెంటనే యీక్రింది కోర్కెలకై ఆందోళన జరపాలి.

(1) డెల్టా ప్రాంతాలనుండి ప్రభుత్వం ధాన్యాదులను దిగుమతులు చేయాలి. బ్యాంకులు, వ్యాపారసంస్థలుకూడా దిగుమతులు చేసికొనుటకు అవకాశం గల్గించాలి.

(2) తినుటకు, విత్తనాలకు నిల్వజేసుకున్నధాన్యాన్ని ఎందుకైనను జప్తు చేయకూడదు.

(3) శిస్తురిమీషనును విరివిగా యివ్వాలి.

(4) చెర్వులను, మైనరుప్రాజెక్టులను బాగుచేయించాలి. రాయలసీమలో సంగమేశ్వరం, తుంగభద్ర కుముద్వతి మొదలగు ప్రాజెక్టులనూ బుడమేరు, తమ్మిలేరు, పోలవరం సోమశిల ప్రాజెక్టులను వెంటనేనిర్మించాలి. వున్నప్రాజెక్టులను అభివృద్ధి పరచాలి.



(5) కరువునివారణ కేంద్రాలలో ప్రభుత్వమే రేషనింగుపద్ధతిపై తగిన ధాన్యాన్నికూలీలకు సప్లయిచేయాలి.

(6) అప్పులపైననూ జమీందారీశిస్తుల బకాయీలపైనను మారిటోరియం యుద్ధానంతరం వరకూ ప్రకటించాలి. చవుకగా పరపతిపుట్టుటకై ఏర్పాట్లు గావించాలి.

ఈ పైసూచనల ప్రకారం వెంటనే కృషి చేయవలసినదిగా స్థానిక రైతు సంఘాలను రైతుసేవకులను సభవారు కోరుచున్నారు.

## అధికాహారోత్పత్తి

యుద్ధపరిస్థితుల మూలంగా కలిగిన దేశదుస్థితిని తొలగించుటకూ, అవసరమైనంత ఆహారపదార్థాలను పండించి, తగినన్ని పదార్థాలు నిలువబెట్టుకొని ఫాసిస్టుల దాడినుండి జయప్రదంగా దేశాన్ని రక్షించుకొనగలుగుటకు విశేషంగా ఆహారపదార్థాల అధికోత్పత్తి కార్యక్రమాన్ని అవలంభించవలసినదిగా ప్రభుత్వాన్ని, రయితులనూ అఖిలభారత రయితుసంఘం నాగపూర్ సమావేశంనాటినుండీ పదే పదే హెచ్చరిస్తూవచ్చింది. కాని ప్రభుత్వం యింతవరకూ సరియైన కార్యక్రమాన్ని అవలంభించుటకు పూనుకోలేదు. ప్రజలకు ఆహారపదార్థాలు ఇతర జీవితావసర వస్తువులూ, సరిగా సప్లయి కాకపోవడమువలన దేశములో విషమపరిస్థితులేర్పడ్డవి. యుద్ధపరిస్థితులుమూలంగా ప్రతి సంవత్సరమూ బర్మా, సయాం దేశములనుండి మన దేశమునకువచ్చు బియ్యం దిగుమతు లాగిపోయినవి. ఈ రాష్ట్రములో ఆహారపదార్థాలకొరతకుతోడు వర్షాలు లేకపోవడంవల్ల రాయలసీమలో పంటలు పూర్తిగా ఎండిపోయి కరువుకూడ ఏర్పడింది. ఆహారపదార్థాల కొరతను, దుస్థితిని ఆహారపదార్థాలనభివృద్ధిచేసే ప్లానులేకుండా పరిష్కరించజాలము. కాబట్టి ప్రభుత్వము అధిక ఆహారోత్పత్తికిగాను యీ దిగువపద్ధతులను అవలంభించవలసినదిగా యీ సభవారుకోరుచున్నారు.

(1) బంజర్లుగాయున్న సాగులాయకైన భూములను, జమీందారీ బంజరు భూములను బీద రైతులకు వ్యవసాయకూలీలకు సాగుకు యివ్వాలి.

(2) బంజరుభూముల సాగులపైనా, శలవులేని ఆయకట్టు సాగులపైనా, డొంకలు, పోరంబోకలు మొదలైనచోట్ల పండించబడే పశుగ్రాసాలపైనా పెనాల్టీలు విధించకూడదు. లోగడ విధించిన పెనాల్టీలు, కేసులు రద్దుచేయాలి.

(3) కొత్త సాగులపై భూమిశిస్తులూ నీటితీరువాలు, తీసివేయాలి.

(4) నాన్ ఇరిగేషన్ చెరువులూ, పంచాయితీ చెరువులుకూడా బంజర్లుగా ప్రకటించి సాగుకు యివ్వాలి.

(5) ఆహారపదార్థాలు కాని పంటలుపండించే భూములలో ఆహారపంటలను పండించుటకు రైతులకు తగిన ప్రోత్సాహమివ్వాలి.

(6) కొత్తసాగులకు అవసరమైన పెట్టుబడిని ప్రభుత్వమే పెట్టాలి. ఆపెట్టుబడిని వడ్డీలేకుండా దీర్ఘకాల వాయిదాలపై రాబట్టుకోవాలి.

(7) పంటలను జప్తుచేయకూడదు.

(8) పంటసరుకులకు ఇతర సరుకులతోబాటు సరియైన ధరలను గ్యారంటీ చేయాలి.

(9) అధికంగా ఆహారపదార్థాలు పండించుటకుగాను రైతులకు వారి పశువులకూ ప్రభుత్వం తిండి సప్లయిచేయాలి.

(10) రైతుల అప్పులకు శిస్తులకు మారిటోరియం ప్రకటించాలి. డిక్రీలు కూడా నిలిపివేయాలి.

(11) రైతుల కవుసరమైన వ్యావసాయకపనిముట్లు చవుకధరలకు ప్రభుత్వమే సప్లయిచేయాలి.

(12) రాష్ట్రంలో తుంగభద్ర, భవానీ, సంగమేశ్వర, పోలవరం, ఈతోడు, బైరదానతిప్ప, శబరి, బుడమేరు మున్నగు ప్రాజెక్టులను నిర్మించాలి.

(13) కొండవాగులకు, చిన్న ఏరులకు మైనర్ ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి.

ఆహారపదార్థాల అధిక ఉత్పత్తినిగూర్చిన ప్రభుత్వ ప్రచారం ప్రజలను ఏవిధంగానూ ఆకర్షించలేదు. మనరాష్ట్రంలో యీసంవత్సరం వివిధజిల్లాలలో బంజరుభూములు సాగుచేయడానికి మెరకభూములను ఆయకట్టులోనికి మార్చడానికీ ప్రభుత్వోద్యోగులు చాల ఆటంకములు కలుగజేయుచున్నారు. అధికోత్పత్తి కార్యక్రమంలో ప్రభుత్వం తన పూర్తి అసమర్థతను వెల్లడించుతోంది. కాబట్టి యీసమస్యను ప్రజలే ముందడుగువేసి పరిష్కరించుకోవాలి. రైతుసేవకులందరూ ప్రజాసమీకరణద్వారా యీ పనిని సాధించుటకుగాను యీ దిగువ కార్యక్రమం ప్రకారం పనిచేయవలసినదిగా యీ సభవారు కోరుతున్నారు.

(1) ప్రభుత్వానికీ పెద్ద పెద్ద భూస్వాములకూ, జమీందారులకూ చెందిన అన్ని బంజరు భూములనూ ముందు సాగురోజులనాటికి బీదరయితులకూ, కూలీలకూ యిప్పించి సాగుచేయించుటకు ఆందోళనా, ప్రజాసమీకరణా యీనాటినుండే చేయాలి.



(2) రైతులకు ప్రభుత్వంచేత వడ్డీలేకుండా ఎరువులు అప్పుగా యిప్పించాలి.

(3) మంచి విత్తనములూ, తక్కువకాలంలో ఎక్కువపంటలు పండేవి, తెగుళ్ళను మాపుజేసేమందులు వగయిరాలున్నూ, వ్యవసాయశాఖవారిచేరైతులకిప్పించాలి.

(4) కోళ్ళు, బాతులు, గొర్రెలు, పందులు, వగైరా జంతువుల్ని విరివిగా పెంచేటట్లు రైతులలో ప్రచారం చేయాలి.

(5) ప్రజలంతా విరివిగా కూరపాదులను పెట్టుకొని కూరగాయలు పండించుకొనేటట్టు చేయాలి. కూరగాయలు, కోడిగ్రుడ్లు చెడిపోకుండా కాపాడేటందుకు ప్రభుత్వంచేత డిహైడ్రేషన్ ప్లాన్టు ఏర్పాటుచేయించాలి.

(6) వ్యవసాయ కూలీలకు న్యాయమైనకూలీరేటును రైతులతోయిప్పించాలి.

(7) ఆహార అధికోత్పత్తియొక్క అవసరమూ, దాని రాజకీయప్రాముఖ్యతా రైతులలో విరివిగా ప్రచారంజేసి అధికోత్పత్తికి ఉత్సాహంగా వారు పూనుకునేటట్లు చేయాలి,

(8) రైతుసేవకులు ముందు చొరవతో అధికోత్పత్తికార్యక్రమాన్ని అవలంభించి ప్రజలకు మార్గదర్శకులు కావాలి.

## మెట్ట ప్రదేశాలలో

(1) వ్యాపారపంటలను సాధ్యమైనంతవరకు మానిపించి ఆహారపంటలను వేయించాలి.

(2) గవర్నమెంటు, జమీందారీ చెరువులను సాగుకుయిప్పించి అందులో ఆహారపంటలే వేసేటట్లు చూడాలి.

(3) అడవులలో పశువులను ఉచితముగా మేపుకునేహక్కు సంపాదించాలి.

(4) కొండవాగులకు, ఏరులకు మైనరు ప్రాజెక్టుల నిర్మాణం తొందరగా పూర్తిజేసేందుకై ప్రభుత్వంమీద ప్రజాసమీకరణద్వారా వత్తిడితీసుకురావాలి.

(5) ప్రతిచెరువు ప్రతి వరవ కాలువ సాగురోజులనాటికి పూర్తిగా మరమ్మతు చేసేటట్లుచూడాలి, అందులకయ్యే ఖర్చులు రైతులపైన ఏమాత్రం విధించకూడదు.

(6) వేరుశనగ వగైరా పంటలలో కంది వగైరా విత్తనాలు కలుపాలి. చల్లి భూములలో కంద, పెండలం, వగైరా దుంపవిత్తనాలు అరటిచెట్లు, బొప్పాయిచెట్లు మొదలగునవి వేయించాలి.

## మాగాని ప్రాంతాలలో

(1) రెండు పంటలు పండించుటకు ఎక్కడెక్కడ వీలుంటుందో అక్కడ రెండు పంటలు పండించవలసినదిగా పూర్తి ప్రచారం చేయాలి. అం రైతులమధ్య రెండు పంటలు పండించవలసినదిగా పూర్తి ప్రచారం చేయాలి. అం దుకు నీరు సప్లయిచేసేటట్లున్నూ ఆపంటలకుకూడా మంచి ధరలను యిచ్చేటట్లున్నూ ప్రభుత్వంచేత గ్యారంటీ యిప్పించాలి.

(2) రెండవపంటకు నీటిసప్లయి తక్కువగావుండి, పెసర మినుము పండని చోట్ల బురద తమిద (చోడి) వేయించాలి.

(3) మాగానిగట్లమీద కూరపాదులు, కందివిత్తనాలు, దుంపలు, అరటిపిల కలు నాటించాలి.

(4) కాలువకట్టలమీద, డొంకలలోనూ కూరపాదులు, పశుగ్రాసమూ వేసు కునే హక్కు సంపాదించాలి.

(5) మురుగుప్రదేశాలకూ, నీటి ఎద్దడి ప్రదేశాలకూ, ఏయే విత్తనములు అవుసరమో అవిన్నీ, ఎక్కువపంటనిచ్చే విత్తనములున్నూ, వ్యవసాయశాఖ వారి ద్వారా రైతులకు సప్లయిచేయించాలి.

(6) గ్రామ కోఆపరేటివ్ సొసైటీలద్వారానూ, వ్యవసాయ రివెన్యూశాఖల ద్వారానూ రైతులకు ఎరువులు ఎక్కువగా యిప్పించాలి.

### ప్ర చా ర ం

తవుడు ఎక్కువగాఉన్న బియ్యం తినవలసిందనీ, దంపుడుబియ్యంవాడుటకు అవకాశంలేనివారు పట్టుతక్కువ మరబియ్యం వాడవలసిందనీ, నారింజతొక్కలు వగైరాలుకూడా జామ్సు (తాండ్ర) గా వుపయోగించుకోవచ్చుననీ, అరటికాయతోళ్లు వగైరాలు పచ్చళ్ళకు పనికివస్తాయనీ, వృధాగా పారవేయవద్దనీ ప్రజలలో విరివిగా ప్రచారంజేయాలి.

### ము గి ం పు

ప్రజల అవుసరాలకూ, సైనిక అవుసరాలకూ తగినంత అధికంగా ఆహార పదార్ధాలను వుత్పత్తిచేసి, ఫాసిస్టులబారిపడకుండా దేశాన్ని, కరువుకంటకాలబారి పడకుండా ప్రజలనూ రక్షించడానికి పూనుకోవలసినదిగా రైతులను, రైతుసేవకులను యీ సభవారు కోరుతూ, అధిక ఆహార ఉత్పత్తికి అవుసరమైన చర్యలన్నింటినీ అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని యీ సభవారు హెచ్చరిస్తున్నారు.



## రైతువుద్యమంలో రంగాగ్రూపు విచ్ఛిన్నప్రయత్నాలు

గతసంవత్సరం ఆం. రా. రై. సం. కార్యనిర్వాహక సభ్యులైన రంగాగ్రూపు రాజకీయ విభేదాలనే మిషతో అ. భా. కి. సభనుండి రాష్ట్రరైతుసంఘాన్ని విడ దీయుటకున్నూ, పనిజేయుట కవకాశంలేదనే మిషతో సంఘాల కార్యక్రమాన్ని రద్దు చేయుటకున్నూ తీర్మానించారు.

ఈతీర్మానంచేయుట కార్యనిర్వాహకవర్గాన్ని తమ గుప్పెటలో ఉంచుకున్న రంగాగారి గ్రూపు గత మూడుసంవత్సరాలుగా అనుసరిస్తూవున్న పాలసీయొక్క చివరిదశయే. రైతుసంఘాలను శాశ్వతంగా తమ గుప్పెళ్ళలోనే ఉంచుకోవాలని వీరియాశ. ఈ ఉద్దేశ్యంతోనే గత సంవత్సరం కడపజిల్లా రైతుసంఘం 4000 సభ్యులకుపైగాచేర్చి పంపినా ఆలస్యమైనదనే సాకుతో వాటిని అంగీకరించక తిరస్క రించారు. ఈఉద్దేశ్యంతోనే పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘ అధ్యక్ష కార్యదర్శులు జైలునుండి విడుదలైవచ్చిన పిమ్మట జిల్లారైతుసంఘాన్ని వునరుద్ధరించుదామని ప్రయత్నాలుచేసినా ఆటంకాలు కల్గించారు. సభ్యత్వరశీదు పుస్తకాలు ఇవ్వలేదు. పాతఫారాలపై జేర్చి రశీదులను రుసుముతోసహా పంపితే తీసుకోలేదు. ఇదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో జిల్లారైతుసంఘ కార్యదర్శి, తదితర రైతుసేవకులు జైలు నుండి విడుదలైవచ్చిన పిమ్మట జిల్లారైతుసంఘాన్ని పునరుద్ధరించటానికి ప్రయ త్నాలుచేస్తే ఆటంకాలు కల్పించారు. పైగా యీరెండు జిల్లాలలోను పూర్వపు జిల్లా రైతుసంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితర ప్రముఖులున్నా వారిని మాని రైతు సంఘాలతో ఏమిసంబంధంలేనట్టి లేక పేరుకు సంబంధమున్నట్టి కొందరితో ఆర్గనై జింగు కమిటీలంటూ ఏర్పాటుచేశారు. ఆకమిటీలైనా పనిచేయటానికి అవకాశాలు కల్గించలేదు. ఆకమిటీలు సభ్యత్వఫారాలకోసం వ్రాసినా వాటిని పంపలేదు. వెనుకటి జిల్లా రయితుసంఘాల వర్కర్లను కలుపుకోవలసినదిగా ఈ కమిటీలు కోరినా అందుల కవకాశం యీయలేదు. కృష్ణా, నెల్లూరు, కడప, కర్నూలుజిల్లా రయితు సంఘాలు, పుంగనూరు, నర్సరావుపేట, గుంటూరు, సత్తెనపల్లి రేపల్లె తాలూకా రయితుసంఘాలు ఇతర రయితువర్కర్లు సభ్యత్వఫారాలు ఇవ్వమని ఎన్నిసార్లు కోరినా ఇవ్వలేదు. ఈ విషయమై అనేక రయితుసంఘాలు అ. భా. కిసాన్ సభకు అప్పీలుచేయగా ఆ సభ ప్రధానకార్యదర్శి స్వామి సహజానంద సరస్వతి వెంటనే సభ్యత్వఫారాలు జిల్లాల కివ్వవలసినదని హెచ్చరించినను ఇవ్వలేదు. ఈ చర్యలను సమర్ధించుకుంటానికై చివరకు యీ సంవత్సరం సభ్యులను చేర్పించుట కవకాశం

కవకాశ మివ్వవలసినదిగా అ. భా. కి.
లేమ గాన పాతసంఘాలనే పనిచేయనిచ్చుట కవకాశ మివ్వవలసినదిగా అ. భా. కి.
లేమ గాన పాతసంఘాలనే పనిచేయనిచ్చుట కోరినారు. కాని స్వామిజీ ఇట్లుజేయుట అన
సభను ఆం. రా. రై. సంఘాధ్యక్షులు కోరినారు. కాని స్వామిజీ ఇట్లుజేయుట అన
వసరమనీ, అధికారమిచ్చుటకు తన కధికారంలేదని యీ కోర్కెను తిరస్క
రించాడు. అదేసమయంలో తరుణం మించిపోవుచుండుటచే జిల్లా రయితుసంఘా
లనే సభ్యత్వఫారాలు అచ్చువేయించుకోవలసినదిగా అనుజ్ఞనిస్తూ ఆవిషయాన్ని
ఆం. రా. రైతుసంఘాధ్యక్షునకు తెలియజేశాడు. జిల్లా రైతుసంఘాలుగూడ గత్యం
తరంలేక తాము అచ్చువేయించుకొనుచున్నామని రాష్ట్రరైతుసంఘ అధికారం
తృణీకరించు వుద్దేశంలేదని రాష్ట్రరైతుసంఘ ప్రధానకార్యదర్శి అరెస్టు అగుటచే
రశీదులు, కోటాడబ్బు ఎవరికి పంపాలో తెలియజేయమని ఆం. రా. రై. సంఘా
ధ్యక్షునికి వ్రాశారు. కాని వారికిని, కార్యనిర్వాహకవర్గమునకున్నూ ఇది సహించ
రానిదైపోయింది. అధికారం తమచేతుల్లోనుండి జారిపోవుచున్నట్లు గ్రహించారు.

మరొకప్రక్క రయితుసంఘాలపై కర్తవ్యభారం హెచ్చింది. రయితులపై
యుద్ధభారాలు అధికంగాపడ్డాయి. ఆహారసమస్య, సాముదాయక జరిమానాలు, చిల్లర
కరువు, శిస్తులబాధలు జమీందార్లదుర్ణయాలు రయితుల కూలీలమధ్య తగాదాలు
కరువు మొ॥ ఎన్నోసమస్యలను రయితుసంఘా లెదుర్కోవలసియున్నది. వీటి
యన్నిటితోను బాటురాజకీయ సమస్యలలోకూడ రయితులకు సరియైన కార్యక్రమం
చూపించి గ్రామఅయిక్యతను ఏర్పరచుటద్వారా దేశరక్షణకు తోడ్పడవలసిన అవ
సరం కల్గింది. ఈబాధ్యతలను నిర్వహించాలంటే సంఘాలను ఘట్టిపునాదులపై
నిర్మించాలి. కేవలంఆందోళన, ప్రచారంచాలవు. నిత్యజీవితసమస్యలలో రయితులకు
నాయకత్వంవహించి నడుపవలసినబాధ్యత రయితుసంఘాలపై పడ్డది. ఈ బాధ్య
తలను నిర్వహించలేక పోయింది నిరుటి కార్యనిర్వాహక వర్గం.

ఈబాధ్యతలను నిర్వహించకుండానే రయితులలో తమ పలుకుబడిని నిల
బెట్టుకొనుటకు రైతుసంఘాలను తమగుప్పెళ్ళలో వుంచుకొనుటకుగానూ రంగాగారి
గ్రూపు రయితుసంఘాల కార్యకలాపాన్ని రద్దుచేయటానికి అ. భా. కి. సభనుండి
విడిపోవటానికి తీర్మానించారు. కాని తమపలుకుబడిని ఏవిధంగా నిలబెట్టుకో
జూస్తున్నారు?

నేడు అ. భా. కి. సభ జాతీయ విద్రోహవైఖరిని అవలంభించు చున్నదని
ప్రచారంజేస్తున్నారు. అరాజకచర్యలు జరుపుటయే కాంగ్రెసు 'పోరాట కార్య
క్రమమని' అదియే విప్లవపంథాయని, ఆవిధంగానే రైతురాజ్యం స్థాపించబడు
తుందని వీరు వాదిస్తున్నారు. ఈ విధంగా తాము అనుసరించే విధ్వంసకార్యక్రమమే



కాంగ్రెసు కార్యక్రమమని ప్రజలను మోసపుచ్చుతూ రైతుసంఘాలను, సేవకులను ప్రభుత్వ ఏజెంట్లుగా దూషిస్తున్నారు. కొంతమంది రైతుసంఘ వర్కర్లు అరెస్టయి నందువల్ల రైతుసంఘకార్యక్రమాన్ని సాగించుట దుర్ఘటమని పైకి చెప్పుచూ, రైతుసంఘాలన్నీ కాంగ్రెసుపేరిట జరిగే విధ్వంసకచర్యలలో పాల్గొనుటే కర్తవ్య మంటూ లోలోన ప్రచారంజేస్తున్నారు. జా. యు. సం, జా. విద్యా. సం. నిర్మాణా నికి ప్రయత్నిస్తూ యువజన విద్యార్థి వుద్యమాలలో చీలికలు తేజూస్తున్నారు, కాని గాంధిజీ లేఖవల్ల నేడు జరిగే విధ్వంసక చర్యలు కాంగ్రెసు కార్యక్రమం కాదని రుజువైంది. ఆహారసమస్య ఎంతతీవ్రంగా పరిణమించిందో, కాంగ్రెసునాయకులు దానిని పరిష్కరించ ఏవిధంగా తహతహలాడుతున్నారో తెలుస్తున్నది. ఈవిధంగా అందరు గుర్తిస్తున్న ప్రధానసమస్యలనుండి దృష్టిని మళ్ళిస్తూ, రైతుసంఘాలను, రైతువర్కర్లనూ దూషిస్తూ, రాజకీయవిభేదాలనే సాకునుజూపిస్తూ తమ పలుకుబడిని రాజకీయంగా రైతులలో నిలబెట్టుకొన జూస్తున్నారు.

రంగాగారి గ్రూపుయొక్క యీ విచ్ఛిన్న పద్ధతులవల్ల రైతుఉద్యమానికి తీరని హానికలుగుతుందని యీ సభవారు భావిస్తున్నారు.

రైతుసంఘాలపై అత్యధిక భారాలుపడ్డ యీ సమయంలోనే రైతువుద్యమం బలహీనపర్చటం రైతులకు ద్రోహంచేయటమే అవుతుంది. ఆహారసమస్యను పరిష్క రించాలన్నా, రాజకీయనాయకుల విడుదల సాధించాలన్నా, దేశరక్షణను జయప్రదంగా నిర్వహించాలన్నా జాతీయైక్యత మిక్కిలి అవుసరం. అందులకై గ్రామాలలో ఐక్యత నెలకొల్పు ప్రధానబాధ్యత రైతుసంఘాలదైయున్నది. ఈ చారిత్రకకర్తవ్యాలను నెర వేర్చుటకై రంగాగ్రూపు వర్కర్సు, రైతుసేవకులందరునూ పూనుకొని రైతు సంఘాలలో అయిక్యతను ఏర్పర్చ కృషిచేయవలసినదిగా యీ సభవారు కోరు చున్నారు.

## రైతు - వ్యవసాయకూలి సామరస్యం

రాష్ట్రంలో అనేక జిల్లాలతో వ్యవసాయకూలీ వుద్యమం అభివృద్ధిచెందుతూ సంఘాలేర్పడుతూ వున్నందుకు ఈ సభవారు తమ సంతోషమును వెలిబుచ్చుచూ సంఘాభివృద్ధికి తమ తోడ్పాటును తెలియజేస్తున్నారు.

ఈనాడు రయితులు, వ్యవసాయ కూలీలమధ్య సామరస్యం తక్కువగా యున్నది. ఒకే ఆర్థికవిధానంవల్ల వ్యవసాయంపై జీవించే యీ యిద్దరు బాధింప బడుచుండుటచే అయిక్యతతో పనిచేయవలసిన అవుసరం ఎంతేనివుంది. నేటి

జమీందారీవిధానపు దోపిడీవల్లను, అప్పులభారాలవల్లను, పౌరసత్వహక్కులు లేక పోవుటవల్లను, ప్రభుత్వం పన్నుల విధానంవల్లను, వ్యవసాయాభివృద్ధిని అరి కట్టుతూ, పారిశ్రామికంగా దోచుకొనే ఆర్థికవిధానంవల్లను ఇర్వురూ ఒకేవిధంగా బాధపడుచున్నారు.

సామాన్య రయితులుకూడ ప్రస్తుత ఆర్థికవిధానంలో తాము ఒకవైపు దోపిడీ చేయబడుచున్నారు. తమ స్వీయరక్షణకుగాను తమ ఆర్థికదుస్థితికి కారకు లెవరో తాము తెలుసుకోలేక పోవుటవల్లను, తగు రాజకీయచైతన్యం లేకపోవుటవల్లను, అజ్ఞానంచే వీరు తిరిగి పరోక్షంగా వ్యవసాయ కూలీలను మరొకవైపు దోపిడీచేయ వలసివస్తూంది. అత్యధిక సంఖ్యాకులైన రయితులే పై దుష్ట ఆర్థిక విధానంవల్ల దివాళాతీసి వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. కాబట్టి యీ బాధ తొలగాలంటె రయితు - కూలీలమధ్య అయిక్యత అవసరం. రెండు ఉద్యమాలు కలిసి తమ తమ మధ్యగల విభేదాలను సౌమ్యంగా పరిష్కరించుతూ ప్రధానసమస్యల నెదుర్కొంటానికి పనిచేయాలి.

రయితు కూలి సామరస్యమును రయితు లెక్కువగా గుర్తించవలసియున్నది. నేటి రాజకీయ, ఆర్థిక క్లిష్టపరిస్థితులలో యీ అవసరము మరీ ఎక్కువగా ఉన్నది. ఆహారసమస్య రయితులను, వ్యవసాయ కూలీలనుగూడ సమానంగా బాధించుచున్నది. ఈనాడు ఆహారసమస్యపై దోపిడీలు, కొట్లాటలు వగైరా జరిగితే రయితుల ఆస్థిపాస్తులకు నష్టంకలుగుటేగాక జాతీయోద్యమమునకూ, జాతీయ రక్షణకే ముప్పుకల్గుతుంది. గ్రామంలో ఆహార పదార్థాలకొరత ఏర్పడుతూ వున్నకొలది వ్యవసాయ కూలీలు మొ॥ బీదజనులలో ఆకలిబాధలు, అసంతృప్తి హెచ్చి అరాజక చర్యలు వ్యాపిస్తే గ్రామ అయిక్యత చెడటం, గ్రామ రక్షణను ఏర్పరచలేకపోవటం, నిరంకుశాధికారవర్గం పౌరసత్వ హక్కులు నాశనంచేయటానికి అవకాశంకల్పించడం శత్రుదాడికి అవకాశాలను కల్పించడం అవుతుంది. రైతు-కూలి సామరస్యమేర్పడితే గ్రామ అయిక్యత ఏర్పడటం ఆహారపదార్థాల కరువును పరిష్కరించి అధికంగా ఆహారపదార్థాలను పండించడం, ఆ విధంగా దేశరక్షణకు తోడ్పడటం, విమానదాడి రక్షణలు; ప్రధమ చికిత్సఏర్పాట్లు వలంటీరుదళాలు నిర్మూలించుట మొ॥ కార్యాలవల్ల దేశంలో సౌమ్యపరిస్థితులను నెలకొల్పి ప్రజల మనోనిశ్చయాన్ని ధృఢపర్చడం, శత్రుదాడికి అవకాశంలేకుండా, శత్రువుపై ఎదురుదాడితీసే అవకాశాలను కల్పించడం, గ్రామ అయిక్యతద్వారానే విధ్వంసక కార్యాలు జరుగకుండా జేస్తూ కాంగ్రెసునాయకుల విడుదలకై ఒత్తిడితెచ్చుటకు, జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచు



టకు పునాదుల నేర్పాటుచేయటం జరుగుతుంది. కాబట్టి రైతుకూలీల సామరస్యానికి రైతుసేవకులందరు పాటుబడవలెనని యీసభవారు హెచ్చరించుచున్నారు.

వ్యవసాయకూలీ సంఘముయొక్క కనీసకోర్కెల ప్రణాళికను ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, అ. భా. రై. సంఘం ఇదివరకే అంగీకరించియున్నవి. కాని ఆచరణలో సంతృప్తికరంగా పనిచేయలేకపోయినవి.

ఇందుకు భాధ్యత ఎక్కువగా రైతులదీ, రైతుసేవకులదీ నని చెప్పాలి. సిద్ధాంతములో అంగీకరించినా రైతుసంఘాలు యీ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టించుటకు ఏమీ కృషిచేయలేదని చెప్పాలి. న్యాయమైనకూలిని యిప్పించుట, నాముపద్ధతిని రద్దుచేయుట, పిచ్చకుంచాలు తీసివేయుట, తిట్టటం కొట్టుటమాన్పుట, విచక్షణా రహితంగా నాగాలువేయడం మాన్పడం, గ్రామోపయోగకరమగు పారిశుధ్యం, రోడ్లువేయించడం మొ॥ వాటిని కూలీల ప్రదేశాలలో చేయకపోవడం, స్థానిక సంస్థలు, పరపతి సంఘములు మొ॥వాటిల్లో కూలీలకు స్థానమివ్వకపోవడం జరుగుతూ యుంది.

ఈ అక్రమాలను తొలగించటానికై రైతుసంఘాలింతవరకు యేమీ పనిచేయలేదని చెప్పాలి. జీవితపరిమాణం అత్యధికంగా పెరిగిపోయినా కూలీలకు కూలి హెచ్చించు ఏర్పాట్లు జరుగలేదు, అధిక ధరలకు ధాన్యం అమ్ముకుందామను లాభాపేక్షతో రైతులు అమ్మకను, అప్పుగాకూడ యివ్వకను నిల్వజేసికొనుటచే దోపిడీలకు కొట్లాటలకు దారి ఏర్పడుతుంది, కాని కూలీలకు కూలీ హెచ్చిస్తూ నాముపద్ధతిని రద్దుచేసిన కృష్ణా పశ్చిమగోదావరి కొన్ని గ్రామాలలో కొంతవరకు రైతు కూలి సామరస్యం ఏర్పడ్డది. ఈ విధమైన సామరస్యం యేర్పడకపోవటం వలననే పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో దోపిడీలు, కొట్లాటలు జరిగినవి.

రైతుసంఘాలు వ్యవసాయకూలీల కనీసకోర్కెల విషయములో శ్రద్ధతీసుకొని ప్రధమంనుండి పనిచేసినట్లయితే యీనాడు యీయిద్దరిమధ్య ఏర్పడిన విరోధ భావాలను పోగొట్టకలిగియుండెడివారము. ఈ అనుభవాలను గుర్తించి యీ క్రింది సూచనలను యీసభవారు చేస్తున్నారు.

(1) 166 పౌ. బస్తాధాన్యం ఎన్నిరూపాయలు అమ్మితే అన్ని అణాలు లేక దానికి సమానమైన ధాన్యం కాని, రోజుకు కనీసకూలీగా యివ్వాలి. కూలీలు రోజుకు ఏడుగంటలు నికరమైనపని చేయాలి.

(2) నాముపద్ధతిని పూర్తిగా రద్దుచేయాలి.

వ్యవసాయకూలీలకు పనిలేని తరుణంలో రైతులు స్వయంగాకాని, గ్రామ

లలో ఏర్పడే ఆహారకమిటీలద్వారా సమిష్టిధాన్యపుఫండునుండి ధాన్యం వడ్డీలేకుండా యివ్వాలి.

(3) తిట్టుట, కొట్టుట మానాలి.

(4) తప్పుడు కొలతలు తీసివేయాలి.

(5) ప్రతిసంవత్సరం జీతగాళ్ళకు కనీసం 15 రోజులు జీతంతోగూడిన సెలవుండాలి.

(6) బంజరుభూములను వ్యవసాయకూలీలకు, బీదరైతులకు ఇప్పించాలి.

ఈ సూచనల ప్రకారం వెంటనే రైతుసంఘాలన్నీ పూనుకొని పనిచేస్తే త్వర లోనే రైతుకూలీ సామరస్యం ఏర్పడుటకు అవకాశం గలదు. ఈవిధంగానే ఈనాడు దేశాన్నిఆవరించియున్నప్రధానసమస్యయైనఆహారసమస్యనుపరిష్కరించగలం. గ్రామ ఐక్యతద్వారా దేశరక్షణకు తోడ్పడగలం. గాంధీజీ కాంగ్రెసు నాయకుల విడుద లను సాధించగలం. ఈవిధంగా రైతుకూలి సామరస్యాన్ని ఏర్పరచుటద్వారా నిర్మాణరీత్యా రెండు వుద్యమాలను ఏకీకృతంగా నడుపుటకు అవకాశం లభించ గలదు. ఇందులకై యిప్పటినుండి మనం ప్రయత్నాలు సాగించాలి. ఈ యిద్దరి మధ్య గల్గే వివాదాలను శాంతియుతంగా పరిష్కారం జేయటానికి. ప్రధాన సమస్య లను అయిక్యతతో ఎదుర్కోటానికి సమిష్టి నాయకత్వం అవసరం. అది క్రమ క్రమంగా ఏర్పడుటకుగాను ఈక్రింది నిర్మాణపద్ధతులనుగూడ అవలంబించవలసి యున్నది.

(1) జిల్లావ్యవసాయకూలీ సంఘాలను, జిల్లారైతు సంఘాలతోబాటు రాష్ట్రరైతుసంఘానికి అనుబంధసంఘాలుగా జేర్చాలి. సంఘసభ్యత్వ బలాన్నిబట్టి యీ సంఘములకు రాష్ట్రరైతుసంఘంలో ప్రాతినిధ్యం యివ్వబడాలి. మరీ తక్కువగా సభ్యులున్న సంఘములకు అదనపు ప్రాతినిధ్యం (weightage) ఇవ్వాలి. వినా దాల సందర్భాలలో సభ్యులలో $\frac{2}{3}$ మందిచే చేయబడిన నిర్ణయాలు అన్ని అనుబంధ సంఘములు అంగీకరించాలి.

(2) జిల్లా రైతుసంఘములు తమ సభలకు జిల్లావ్యవసాయకూలి సంఘప్రతి నిధులను ఆహ్వానించాలి. వారికి చర్చలలో పూర్తి స్వాతంత్ర్యమివ్వాలి. కూలిసంఘ ప్రతినిధులు మొత్తంగా వ్యతిరేకించిన తీర్మానాలను రాష్ట్ర రైతుసంఘ నిర్ణయానికి పంపాలి. ఈలోగా (రాష్ట్రసంఘ నిర్ణయంజరిగే) పూర్వమున్న ఆచారాన్నే అవలం బించాలి. ఇదేవిధంగా జిల్లా వ్యవసాయకూలీ సంఘసభలకు జిల్లా రైతుసంఘ ప్రతి



నిధులనుపంపాలి. ఇదే విధానమును తాలూకా, గ్రామ రైతుసంఘములుగూడ అవలం బించాలి.

(3) ఇరువురికి సంబంధించిన విషయాలగు కరువు చౌకధరల డిపోలు, సాముదాయక జరిమానాలు, రేషనింగు, బంజర్లసాగులు, గ్రామోద్ధరణ కార్యాలు మొ॥ వాటి విషయాలలో సమిష్టి ఆందోళన జరపాలి. సమిష్టిరాయబారాలు, మహ జర్లు ఏర్పాటుచేయాలి. సమిష్టికమిటీల యాజమాన్యంక్రింద ఇవి జరగాలి.

ఈపై సూచనలను వెంటనే రైతులలో తీవ్రంగా ప్రచారంజేస్తూ ఆచరణలో పెట్టించుటకు కృషిచేయవలసినదని రైతుసేవకులను, సంఘములను యీసభవారు హెచ్చరించుచున్నారు.

## రాయలసీమ, నెల్లూరు కరువు

ఈ సంవత్సరం రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో కరువు తిరిగి తీవ్రరూపం దాల్చింది. అనేకప్రాంతాలలో వర్షములులేక పైర్లు పూర్తిగాపోయినవి. అయిననూ ప్రభుత్వం తగుచర్యలు తీసికొనుటలేదు. రెమీషన్లు అనేక కరువు ప్రాంతాలకు ఇవ్వలేదు; కరువు నివారణ పనులను ప్రారంభించలేదు; ఆ ప్రదేశాలల్లో ఆహార పదార్థాలు సప్లయి అగునట్లు ఏర్పాట్లు చేయుటలేదు. ప్రభుత్వంయొక్క ఈ నిర్లక్ష్య విధానంయెడ ఈ సభవారు తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నారు.

ఈ కరువు సమస్యను పరిష్కరించుటకై వెంటనే రైతు సంఘములన్నియూ పూనుకోవలెను. అన్ని ప్రాంతములలోను కరువు కమిటీల నేర్పర్చి ఆందోళనను సాగించవలెను. ఇందులకై ఆ ప్రాంతాలలోని కాంగ్రెస్, ముస్లింలీగు, హిందూ మహాసభ, అర్యవైశ్య యువజనసంఘాలు ము॥ ప్రజాసంస్థలున్నూ, బ్యాంకులు పరపతిసంఘాలు, స్థానికసంస్థలు మున్నగునవన్నియు సహాయపడవలెననియు, ఆ సంస్థలను ఈ సభవారు కోరుచున్నారు.

ఈ కరువు సమస్యా పరిష్కారమునకై పనిచేయుటకుగాను ఆంధ్రరాష్ట్ర రయితు సంఘము ఫండును వసూలు చేయవలెనని తీర్మానించుచూ ఫండునకు రయితులందరూ విరివిగా విరాళముల నీయవలసినదిగా ఈసభవారు కోరుచున్నారు.

## నిర్మాణ సమస్యలు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం 1928 లో ఏర్పడినప్పటికిన్నీ జయప్రదమైన కృషి కొంతచేసినప్పటికిన్నీ నిర్మాణాత్మకంగా ఇంకా బలహీనంగా [illegible] చాలి. జిల్లా సంఘాలుగూడ ఇదేస్థితిలో వున్నాయి. ఈవిషయం [illegible]

లోను, అగస్టు 9 ది సంక్షోభంలోను, ఆహారసమస్య విషయంలోను వ్యక్తమైంది. యుద్ధారంభంలో కొన్ని జిల్లాలలో రయితుసంఘములే పనిచేయక నామమాత్రావశిష్ట మైనాయి. ఆగస్టు 9 సంక్షోభ సమయంలో అ. భా. రై. సంఘం పాలసీ స్పష్టంగా వున్నప్పటికి ప్రజలను విధ్వంసక చర్యలలో చేరనీయకుండా ఉంచటానికి రయితు సంఘాలు అశక్తమైనాయి. ఆహారసమస్యలోను అహార అధికోత్పత్తివిషయంలోను సాముదాయక జరిమానాల విషయంలోనుగూడ రయితుసంఘముల బలహీనత స్పష్ట మైనది. ఈలోటు ఎందువల్ల జరిగిందో గుర్తించాలి.

ఇంతవరకు రయితుసంఘాలు ఎక్కువగా ఆందోళన ప్రచారంమీదనే ఆధార పడివున్నాయి. రయితు సంఘసభ్యులను చేర్పించినపిమ్మట సంఘకృషిబహుస్వల్పం. గ్రామసంఘాలు సమావేశమవటం అరుదు. సంఘసభ్యులందరు సంఘవ్యవహారాల్లో పాల్గొనేటట్లు చేయటంలేదు. అనేకజిల్లాలలో గ్రామసంఘములులేవు, ఉన్న ప్రాంతాలలో గ్రామసంఘములకు ఆఫీసులులేవు. చివరకు గ్రామానికంతకూ సంబంధించిన పి. డబ్లియు. డి. లంచాలు, నజరానాలు, పెనాల్టీవిషయములోకూడ ప్రజాసమీకరణ వుండేదికాదు. ఏ ఇద్దరు ముగ్గురో రయితుసంఘం తరఫున అన్ని వ్యవహారాల్లోను వ్యవహరించేవారు. గ్రామానికి సంబంధించిన అనేకవిషయాలలో (పంచాయితీబోర్డు, పారిశుధ్యం, పఠనాలయం వగైరా) గ్రామరయితుసంఘములు జోక్యంకలిగించుకొనే వేకావు. పీటన్నిటికితోడు రయితుల ఇబ్బందికి కారణమైన రాజకీయ, ఆర్థిక, సాంఘికకారణాలనుగూర్చి రయితులను తెలిసికొనేవారిగా చేయటానికిగాని, నవీన వ్యవసాయ పరిశోధనలనుగూర్చిగాని ప్రభుత్వంతో వ్యవహరించటం విషయంలో రయితులను తెలుసుకొనేవారినిగా చేయటానికిగాని రయితు సంఘములు పూనుకోనే లేదు. రయితుసేవకులే వీటిని తెలిసికొనుటకు కూడ ఏర్పాట్లు గావింపబడలేదు.

తాలూకా రైతుసంఘములస్థితిగూడఇదే. అనేక తాలూకా రైతుసంఘములకు ఆఫీసులులేవు. ఎల్లకాలం పనిచేసే వర్కర్లుగాని, అధవా అధ్యక్షకార్యదర్శులుగాని లేరు. తాలూకాలోవున్న సమస్యలపై తాలూకారయితుల నందరిని సమీకరించుటకు, ఇతర ప్రాంతాల రయితుల సానుభూతి సంపాదించుటకు ప్రయత్నాలు జరుగలేదు. అధమం తాలూకాలో వివిధగ్రామాలలో జరిగే సంఘకృషిని కేంద్రీకృతంచేయటం జరగలేదు. సంఘవర్కర్లకు దైనందిన కార్యకలాపాన్నిగూర్చిగాని, నేటి రాజకీయ ఆర్థిక విషయాల్ని అర్థంచేసుకొనటాన్నిగూర్చిగాని, నేటిప్రభుత్వ చట్టాలు, వాటివల్ల రయితులు పొందగల్గిన లాభాలు, పొందు నష్టాలుగాని తెలుసుకొనుటను గూర్చి యే విధమైన తర్ఫీదు యివ్వబడలేదు.



జిల్లా రయితు సంఘములున్నూ (కృష్ణాజిల్లా రయితుసంఘం తప్ప) ఇదే స్థితిలోవున్నవి. ఆఫీసులను సరిగా నడపడం, రిపోర్టులు తెప్పించుకొనడం, రాష్ట్రసంఘమునకు రిపోర్టు పంపటం, జిల్లా అంతటికి కేంద్రీకృతమైన కార్యక్రమం వేసుకొని వర్కర్లను ఆ యా ప్రదేశాలకు పంపి పనిచేయించటం జరగలేదు. ఫైల్సు జమాఖర్చులు సరిగా వుంచడం జరగలేదు, వర్కర్లకు ట్రైనింగు యివ్వటం బహు తక్కువగా జరిగింది. జిల్లానాయకులకే ప్రాంతీయాభిమానం వదలి జిల్లాదృక్పధం ఏర్పడటంగాని, జిల్లా రయితునాయకులుగాగాని అభివృద్ధి అవటం జరగలేదు. రాష్ట్రసంఘమునకు, జిలాసంఘమునకు మధ్యసంబంధం నామమాత్రంగా వుండేది. జిల్లాసంఘములు తాలూకా సంఘములకు సరియైన సూచనలివ్వటంలేదు. తనిఖీలేదు. కారక్రమం ఎవరు, ఏ ప్రాంతాలలో ఎంతకాలం జరపాలి అనే ప్లానింగులేదు.

రాష్ట్రసంఘం నామమాత్రంగానే వ్యవహరించేదిగాని, వివిధ జిల్లాల కేంద్ర సంఘంగా ఎన్నడూ వ్యవహరించలేదు. జిల్లారైతుసంఘములకు అతీతమైనట్టి, వాటిపై సర్వాధికారాలు గలట్టి సంస్థగా మాత్రమే వుండేది. కాని జిల్లాలకునూ, రాష్ట్రం మొత్తంమీద రైతులందరకునూ సంబంధించిన సమస్యలపై కేంద్రీకృతమైన ప్లాను ప్రకారం కృషిజరుగక రాష్ట్రసంఘం ప్రత్యేకంగాను, జిల్లాసంఘములు ప్రత్యేకంగాను పనిజేసేవి. జిల్లాసంఘములనుండి రిపోర్టులు తెప్పించుకొనుటకు, కార్యక్రమాన్ని తనిఖీచేయుటకు విమర్శించుటకూ, జిల్లాసంఘములకు ప్రధానసమస్యలపై నిర్మాణాత్మకమైన సూచనలిచ్చి పనిచేయించుటకుతగిన ఏర్పాట్లు జరుగలేదు. కేవలం సభ్యులను చేర్పించటం, ఏన్నికలు జరిపించటం, కొన్ని సమస్యలపై ఆందోళన చేయుటకు సర్క్యులర్లను పంపించటం మినహా రాష్ట్రసంఘ కార్యక్రమం యేమీ ఎక్కువ వుండేదికాదు. క్రిందిసంఘములకు రిపోర్టు లివ్వటంగాని, ఒకజిల్లా అనుభవాన్ని ఇతర జిల్లాలకు తెలియజేయటంగాని జరుగలేదు. రాష్ట్రసంఘ కార్యనిర్వాహకులలో వివిధ జిల్లాలలోని సమస్యలను అవగాహన జేసుకొని పనిచేయించటానికిగాను పూర్తికాలాన్ని వినియోగించగల వర్కర్లు తయారుచేయబడలేదు.

రయితుఉద్యమాన్ని నిర్మాణరీత్యా బలపరచడానికి యీక్రిందిపనులుచెయ్యాలి:-

(1) అన్ని జిల్లాలలోనూ జిల్లా, తాలూకా ఆఫీసులుపెట్టించాలి. రాష్ట్ర ఆర్గనైజర్లు రెగ్యులర్‌గా వీనిని తనిఖీచేస్తూ యుండాలి.

(2) జిల్లా, తాలూకా సంఘ బాధ్యులకు ఒక సెలబస్ తయారుచేసి ఏప్రిల్ [illegible]15 వ తేదీన రాష్ట్రసంఘ స్కూలు ప్రారంభించాలి.

(3) గ్రామ రయితుసంఘవర్కర్లకుకూడ రాష్ట్ర రయితు సంఘం ఒక సెలబస్ తయారుచెయ్యాలి. కృష్ణా గుంటూరు జిల్లాలకు ఒక స్కూలు, పశ్చిమగోదావరి తూర్పుగోదావరి వైజాగ్ జిల్లాలకు ఒక స్కూలు, నెల్లూరు రాయలసీమ జిల్లాలకు ఒకస్కూలు, మొత్తం మూడుప్రాంతీయస్కూళ్లు రాష్ట్రసంఘం నడపాలి. ఈ సిలబస్ ఆధారంతో ప్రతి జిల్లాలోను, జిలాసంఘములు గ్రామ రయితుసంఘ వర్కర్లకు స్కూలునునడపాలి. ఈస్కూళ్ళను ఏప్రిల్ చివరి వారంలో ప్రారంభించాలి.

(4) రిపోర్టింగు.

(5) జిలా, తాలూకా ఆర్గనైజర్లు.

(6) గ్రామ జీవితంతో సంబంధం పెట్టుకోవాలి.

## అడవి సమస్య

రయితు జీవితానికి అడవులు అత్యవసరము. కట్టె, కంప, ఆకు, పశువుల మేత, వ్యవసాయానికి కొయ్యసామాను తగినంతగా లేకపోతే వ్యవసాయము కుంటుపడుతుంది. వర్షాలకుకూడా అడవులే ఆధారము. కనుకనే అడవులనుపోషించి సరిగా వినియోగించడము రైతులకర్తవ్యము. కాని అటవీ శాసనముక్రింద రైతులకు వుండవలసిన హక్కులూలేవు. బాధ్యతలంతకూలేవు.

1. అడవుల్లో ప్రభుత్వ పెత్తనము క్రిందకొన్ని, పంచాయితీలక్రింద కొన్ని పంచాయతీలు సక్రమంగా పనిచేయక రయితులకు లేనిపోని కష్టాలుకల్గుతున్నాయి. అడవులు రయితుకు సహాయపడేబదులు కంటకమైనాయి. తలమించిన పుల్లరులు తప్పవు. కేసులు, పెద్దల లంచాలలో నలిగిపోతున్నారు.

2. బీదరికంలో దిక్కులేకఅల్లాడుతున్న రయితాంగమునుండి బడ్జెటుప్రకారము ఆరులక్షల పుల్లరివసూలు కావలసియుంటే అందుకు నాలుగురెట్లుగా లంచాలు వసూలుచేస్తున్నారు. అటవీశాఖకు షుమారు ఆరులక్షలపైగా ఖర్చవుతుంది. ఈ పరిస్థితుల్లో పుల్లరి ప్రభుత్వానికంతగా లాభకరములేకపోగా రయితులను లంచాలబారిలో పడవేసింది. పుల్లరిపూర్తిగారద్దుచేసి అడవులనుండి కలప, పండ్లు, పప్పు, తేనెచెక్క, ఆకుద్వారా వచ్చే ఆదాయమువల్ల అడవులను రక్షించి పోషించవచ్చు.

3. రిజర్వులైను గ్రామాలకు దరిదాపుల్లో ఉన్నందువల్ల పశువుల కవసరమైన మేతనీళ్ళు లేక రయితుకు ఆధారమైన పశుసంపద పాడవుతూవుంది, పైగా పశువులు గాడివదిలితే రిజర్వు. దానితో జరిమానాలు, లంచాలు.



4. కొన్ని ప్రాంతాలలో అడవులను కాపాడాలనే నెపముతో, పూర్తిగా మూతవేసి, పశువులనోటికాటిని పాడుచేస్తున్నారు. గడ్డి బాగాపెరిగి, వేసవిలో యెండి తగలబడి అడవులనే నాశనముజేస్తున్నాయి. కరువుకాలములో పశువులు మేయకుండా మూతవేయడము రైతాంగానికి పెద్ద దెబ్బ.

5. మోటార్లకు, యింజన్లకు బొగ్గు మిక్కుటముగా అవసరమైనందువల్ల అడవులను విచక్షణలేకుండా చింత, మామిడి మొదలగు చెట్లనుకూడా నరకివేస్తున్నారు, ఈరీతిగా కనపడిన చెట్టునంత పడగొట్టూవస్తే సంవత్సరానికి ముఖ్యమైన అడవులు బంజరులవుతాయి.

## కోరికలు

అడవులకు, రయితులకు ఉన్న అన్యోన్య సంబంధాన్ని ప్రభుత్వము గుర్తించి ఈ క్రింది అవసరాలను వెంటనే తీర్చాలి.

1. పంచాయితీలు సరిగా పనిచేయుటకై యెన్నికల విధానాన్ని మార్చాలి. ఓటింగుహక్కు పశువులున్న వారికందరికి వుండాల.

2. పుల్లరి పూర్తిగా రద్దుచేయాలి.

3. రిజర్వులైనులు గ్రామాలకు కనీసము ఒక మైలుదూరముండాల.

4. అడవుల మూతలు తీసివేయాలి.

5. వ్యవసాయ పరికరాలకు అవసరమైన కొయ్య. వంటచెరుకు, గడ్డి, జోద ఉచితంగా తెచ్చుకోడానికి అనుమతి యివ్వాల.

6. లంచాలను రూపుమాపాల.

7. జమీందారీ అడవుల విషయములో జమీందార్లు మద్రాసు పారెస్టు శాసనాన్ని యెస్టేట్లలో ప్రవేశపెట్టి రయితులకు అనాది సిద్ధంగావున్న హక్కులను భంగపరచరాదు.

8. వున్న అడవులను కాపాడుతూ పాత అడవులను వినియోగించుకొని వాటిస్థానములో కొత్త అడవులను వేయాల.

## ఆయకట్టు నజరానా

ఈ రాజధానిలో ఏ యితర జలాధారములక్రిందను, ఎక్కడను విధింపబడని నజరానా ప్రభుత్వానికి అన్నింటికంటె అధిక ఆదాయము వచ్చు కృష్ణా, గోదావరి డెల్టాలలో విధించి రద్దుచేయకుండా ఎప్పటికప్పుడు వాయిదాలు వేయుట [illegible]

54 మేజరు జలాధారము అన్యాయం. ఈ రాజధానిలో ప్రభుత్వానికి సంబంధించినవి లును, 36000 మైనరు జలాధారములును వున్నవి. మేజరు జలాధారములలో 26 మాత్రం లాభదాయక జలాధారములక్రింద విభజించబడినయి. కృష్ణా, గోదావరి డెల్టాలు మంచి లాభదాయక జలాధారములు. కృష్ణాడెల్టామీద మొత్తం పెట్టుబడి రు 2,19,79,404 లు. వచ్చు నికరాదాయం రు 36,28,844 లు. అనగా 16.51% నికరాదాయమన్నమాట. గోదావరి డెల్టాలో నికరాదాయం 18% లు. యీ విధంగా మంచి లాభకరంగా యీ రెండు జలాధారములు వున్నప్పటికీ నజరా నాలు విధించడం శోచనీయం.

నూతనముగా యీరెండు జలాధారములక్రిందా ఆయకట్టులో చేర్చబడిన భూములలో కొన్ని సముద్రతీర ప్రదేశాలగుటచేత చవిటి భూములు, కొన్ని మెరక భూములు, పల్లపుసాగుచేయుటకు ముందుగానే పెట్టుబడి అవుసరమున్నది. చాల వరకు అన్నిభూములూ ఇర్రిగేషన్ కాలువలకు చివరిభూములగుటచే నీటికరువుకును, నీటిముంపుకును గురియగుచున్నవి. ఈ భూములను బలపరిచి ఫలవంతముగా చేయు టకు ఎరువులు వగైరాలకు చాల డబ్బు వెచ్చింఛవలసియున్నది. అదిన్నీగాక కొన్ని భూములు య 1కి రు 50 లు కిమ్మతు కలిగినవై యున్నవి.

అందుచేత యీ నజరానా విధింపబడినప్పటినుండియు రైతులు దుర్భర మును, న్యాయ విరుద్ధమును అగు యీ నజరానాను రద్దుపరచ వలసినదని సభలు జరిపి తీర్మానాలద్వారా, రాయబారాలద్వారా అమిత ఆందోళనచేస్తూనేవున్నారు. అయినప్పటికి నజరానాను పూర్తిగా రద్దుచేయకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు వసూళ్ళనుమాత్రం వాయిదాలు వేస్తోంది. వాయిదాలు వేసినంతమాత్రాన రైతులకు పూర్తిగా న్యాయంకలుగదు. కాబట్టి దుర్భరమూ, అన్యాయమూ అయిన నజరానా లను పూర్తిగా రద్దుచేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వాన్ని యీ సభవారు కోరు తున్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణం.

శాంతిసమయంలోనే మద్రాసు రాష్ట్రంలో పండే పంటలు చాలక సాలీనా 13 లక్షల టన్నుల ధాన్యం బర్మాసయాంలనుండి దిగుమతిచేసుకోవలసి వస్తున్నది. ఆ లోటును తొలగించి యీ రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలోనూ, నెల్లూరు లోనూ ప్రజలను కరువుకాటకాలనుండి కాపాడుటకు ప్రభుత్వము వీలున్నచోట్ల ప్రాజెక్టులను నిర్మించవలసిన అవుసరమున్నది. తగినన్ని నదులు సాగులాయక్కైన



లక్షలకొలది యకరాల భూమి యీ రాష్ట్రంలో వున్నయి. కాని ప్రభుత్వము మాత్రము ప్రాజెక్టుల నిర్మాణానికి సంవత్సరాల తరుబడి కాగితములమీద ప్లానులు వేయడం తప్ప నిర్మాణకార్యక్రమానికి పూనుకోవడంలేదు.

ఇపుడు యుద్ధావుసరాలవల్లనూ, విదేశీ దిగుమతులు ఆగిపోయినందువల్లనూ ఆహారపదార్థాలను అధికంగా ఉత్పత్తి చేయవలసియున్నది. యుద్ధావుసరాలకూ, ప్రజలకూ తగినంతతిండిని సప్లయిచేయనిదే కోట్లకొలది రూపాయలను విచ్చలవిడిగా ఖర్చుపెట్టి సైన్యాన్ని తయారుచేసినంత మాత్రాన దేశాన్ని ఫాసిస్టుల బారినుండి రక్షించుకోజాలము. అందుచేత ప్రాజెక్టుల అవుసరం మరీఎక్కువైనది, ప్రతిచోటా ప్రాజెక్టులను స్థాపించినట్లయితే అధిక ఆహారఉత్పత్తీ జరుగుతుంది. ఆ ప్రాజెక్టుల మీద ప్రభుత్వానికి తగినంత రివెన్యూ ఆదాయమూవస్తుంది.

కనుక వెంటనే యీరాష్ట్రంలోగల తుంగభద్ర, సంగమేశ్వర, బుడమేరు, పోలవరం, శబరి, ఈతోడు, భైరవానతిప్ప, సోమశిల, పెన్న, కుముద్వతి, మొదలగు మేజరు ప్రాజెక్టులనూ, వీలున్న ప్రతిచోటా విరివిగా మైనరు ప్రాజెక్టులనూ, నిర్మించ వలసినదిగా మద్రాసు ప్రభుత్వాన్ని యీ సభవారు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిర్బంధచర్యల నిరసన

అఖిలభారత రైతుసంఘ పాలసీననుసరించి రయితుసంఘములకు దేశములో జరుగుచున్న అరాచకచర్యలతో ఎట్టి సంబంధము లేనప్పటికి ప్రభుత్వము తన తీవ్ర నిర్బంధచర్యలద్వారా రయితుసంఘములమీద, రయితుసేవకులమీద దాడి వెడలు తోంది.

దేశములో ఏర్పడిన ఆహారపదార్థముల కొరతను తీర్చుటకు రైతాంగమంతా అధికాహారోత్పత్తికి పూనుకునేటట్లు రైతుసంఘములన్నీ తీవ్రకృషిచేస్తున్నవి. ఆహారపదార్థకమిటీలు, చౌకడిపోలు స్థాపించుటద్వారా ఆహారపదార్థములు ప్రజాసా మాన్యమునకు అందునట్లుకూడా కృషిచేస్తున్నాయి.

యీవిధంగా జపాను ఫాసిస్టుల దండయాత్రకు గురికానున్న భారతదేశ ములో అల్లర్లు దోపిడీలు జరుగకుండాను, ప్రజలలో అసంతృప్తి, చీకాకులేకుండా శాంతిని కాపాడుతూ ప్రజలను ఐక్యపరచి ఫాసిస్టు వ్యతిరేకపోరాటంలోకి సమీక రించుచున్న రయితుసేవకులను అరెస్టుచేయుట, రయితుసంఘ మీటింగులను నిషే ధించుట వగైరా నిర్బంధచర్యలద్వారా దేశము సులువుగా జపాను ఫాసిస్టుదాడినెదు మునకు లోనగునట్లు చేస్తున్న ప్రభుత్వ నిర్బంధచర్యలను ఈ సభవారు తీవ్రముగా

రయితుసేవకులందర్నీ విడు
నిరసించుచూ వెంటనే సదరు నిర్బంధచర్యలనుమాని రయితుసేవకులందర్నీ విడు
దలచేయవలసినదిగా ప్రభుత్వమువార్ని ఈసభవారు హెచ్చరించుచున్నారు. ప్రభుత్వం
సదరు చర్యలను మానుకొనునట్లు రయితులు. రయితుసంఘములు, రయితు సేవకులు
సభలు, తీర్మానములు మహజర్లు డెప్యుటేషన్లుద్వారా తీవ్ర ఆందోళన చేయవలసిన
దిగా ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

డిఫెన్సు ఆఫ్ ఇండియాఆక్టు 56 (1) క్రిందను లేక సి ఆర్. పి. సి 144
క్రిందనున్నూ ఆంధ్రజిలాలలో ఏవిధమైన బహిరంగసభలు జరుగకుండ నిషేధిం
చుచు మరీఅన్యాయంగా పశ్చిమగోదావరి, కర్నూలు, విశాఖ, తూర్పుగోదావరిజిలా
లలో రయితుసంఘఎన్నికలుకూడా నిషేధించుచుయిచ్చిన ఆర్డరులు సామాన్య పౌర
సత్వహక్కులను పూర్తిగా భంగపరచుచున్న ప్రభుత్వచర్యను ఖండించుచు అట్టి
ఆర్డరును వెంటనే ఆయాజిలాలలో ఉపసంహరించికోవలెనని ప్రభుత్వాన్ని ఈసభ
వారు హెచ్చరించుచున్నారు.

## చిల్లర కరువు

మనదేశంలో చిల్లరకరువు విపరీతరూపందాల్చింది. ముఖ్యంగా రయితులు వ్యవసాయపు పనిముట్లు యితర జీవితావుసరాలు వస్తువులు, కొనుక్కొనుటకు పట్టణాలకు వొచ్చి డబ్బుఉండికూడా, చిల్లరదొరకక ఒకటి రెండు రోజులుకూడా పస్తు పడిఉండాలిసొస్తోంది. ఆహారపదార్థాల కరువు ఒకవైపు, చిల్లరకరువు మరోవైపు ప్రజలను ఎక్కువయిబ్బంది పాలుజేస్తున్నాయి. యీమధ్య చిల్లరకరువు నివారణకు ఎక్కువగా కాన్లువేశామని చెప్పినారు. కాని అలాంటి కానులు యింతవరకు పూర్తి చలామణిలోకి రాలేదు. కారణం కాన్లకి చిల్లులుఉండుటచే వాషర్లకు ఉపయోగించుచున్నారు. విపరీతమైన ధరల పెరుగుదలతోపాటు యిదివరకుయిచ్చే ఒక్క వాషరు 0–0–3 యిస్తే యిప్పుడు 0–1–3 అయింది. దానివలన యీకాన్లే వాషర్లగా ఉపయోగించడానికి నిల్వచేస్తున్నారు.

ప్రభుత్వం చిల్లర దొంగలను అరికట్టుటకు ఎలాంటి ప్రయత్నం చేయుటలేదు. యీచిల్లర కరువునివారణ నిమిత్తం ప్రభుత్వం వెంటనే యీక్రింది పనులను చేయాలని యీ సభవారు కోరుచున్నారు.

(1) చిల్లర నాణెములను విరివిగావేయాలి.

(2) చలామణికితప్ప మరేవిధంగా ఉపయోగపడని నాణెములను వేయాలి,

(3) రాగికి యుద్ధఫలితంగా ధర యెక్కువైనదిగాన చిల్లరనాణాలు అట్టి



ప్రత్యేక వస్తువుల వ్యాపారానికి ఉపయోగించకుండా చేయాలి.

(4) చిల్లర దొంగలను శిక్షించాలి.

## సాముదాయక జరిమానాలు

ఎవరోకొందరు వ్యక్తులుచేసినటువంటి దేశరక్షణ విధ్వంసక చర్యలకుగాను సాముదాయకంగా ప్రజలమీద జరిమానాలువిధించి వసూలు చేస్తున్నారు. కొన్నిచోట్ల చేశారుకూడాను. జరిమానాలువిధించిన గ్రామాలవారు యీవిధ్వంసక చర్యలతో మా కెట్టి సంబంధం లేదనియు యీవిధ్వంసక చర్యలవల్ల మాతృదేశాన్ని ఫాసిస్టురాక్షసులకు అప్పగించటం జరుగుతుందనియు మద్రాసు ప్రభుత్వంవారికి అనేకసార్లు అర్జీలద్వారా పంపించారు. కాని ప్రభుత్వం దీన్నిపెడచెవిని పెట్టింది. దేశరక్షణకు ప్రజల సహకారం పొందవలసిన యీసమయంలో, దేశంలో ఆహార సమస్య అతిక్లిష్టరూపందాల్చిన యీసమయంలో యిటువంటి జరిమానావసూళ్ళు చేయటంవల్ల దేశరక్షణకార్యక్రమం కుంటుపడటమేగాక దేశానికి ఫాసిస్టుప్రమాదం హెచ్చుతుంది. కనుక యిప్పటికైనా గుర్తించి ప్రభుత్వంవారు ప్రజలవద్దవసూలు చేసినచోట్ల తిరిగియిచ్చివేస్తూ వసూలుచేయనిచోట్ల జరిమానా రద్దుచేయవలసిందిగా యీసభవారు కోరుచున్నారు.

## పొగాకు పన్నులు

ఆంధ్రరాష్ట్రము పొగాకును హెచ్చుగా పండించుచున్నది. పొగాకుపండించే రయితు వ్యాపారస్తుల దయాదాక్షిణ్యంమీద ఆధారపడవలసివచ్చింది. రయితు తన సరకును ఐ. యల్. టి. డి. మొదలగు కంపెనీలకు తీసికొనివెళ్ళి పేసింగ్ సమయములో చిందరవందరై పేరెంపోయిన సరకును మరల తీసికొనిపోయి నష్టపడజాలక వ్యాపారులడిగిన ధరల కమ్ముకొనవలసివచ్చుచున్నది. గుంటూరు మొదలగు చోట్ల వ్యాపారులు లండన్ వ్యాపారులతో కుట్రలుపన్ని బూటకంగా ఒక సర్టిఫైయింగ్‌కమిటీ నేర్పరచి రయితులు తమ సరుకును విదేశములు పంపుకొనుటకు వీలులేకుండా ఆటంకాలు కలుగజేస్తున్నారు. గుంటూరు, బెజవాడ మార్కెట్ కమిటీలు ఉన్నప్పటికి కమిటీ నిర్ణయించిన మార్కెటులోనే వ్యాపారులు సరుకును కొనవలెనని నిర్బంధించుటకు, రయితుసరకును హామీగా పెట్టుకొని వ్యవసాయము క్యూరింగ్, గ్రేడింగ్ ఖర్చుల కప్పులనిచ్చి, సరకుకు సక్రమధరలను రాబట్టిపెట్టుటకు కమిటీ కధికారములేనందున రయితులు వ్యాపారుల యిష్టంమీద ఆధారపడి వారికి

గిన ధరలకు తమ సరకుల నమ్ముకొనవలసివచ్చుచున్నది. అందువల్ల పొగాకుపై
యేపన్ను వేసినప్పటికి రయితే భరించవలసివచ్చుచున్నది.

ఇదివరకు మద్రాస్ ప్రభుత్వం విధించిన పొగాకువస్తువులపై పన్నుల
వ్యాపార అమ్మకపుపన్నులతో రయితు కృశించిపోవుచున్నాడు. మార్కెట్ కమి
టీలవలన ప్రయోజనాలు లేకపోగా కమిటీపన్నులుమాత్రం భారంగా వున్నవి. వ్యాపా
రులు అవకాశమును చూచుకొని యీపన్నులను అటు రయితులనుండి, ఇటు పొగాకు
వస్తువులనుకొనే వారిపైనా యీ పన్నులనురుద్ది రయితులను, ప్రజలను దుర్భర
దుస్థితిపాలుజేయుచున్నారు, 100 కి 80 మంది గానున్న బీద రయితులు, కూలీలు
ఉపయోగించే తడుపు పొగాకు, చుట్టలు, బీడీలు, చౌకరకపు సిగరెట్లమీద పన్నులు
కొన్నిరెట్లు అధికంగాపడి బాధపడుచున్నారు.

కేంద్రప్రభుత్వం ఇట్టి పరిస్థితులలో 100 కి 20 వంతులు పన్నువేయటం
దుర్భరం. కాబట్టి ప్రభుత్వం యీ పన్నులను రద్దుచేసి రయితుల యీ కనీసకోర్కె
లను తీర్చవలెనని యీసభవారు ప్రభుత్వమును హెచ్చరించుచున్నారు. రయితులు
తమ కనీసకోర్కెలను తీర్చుకొనుటకు ఆందోళనను ప్రారంభింపవలెనని యీసభ
వారు కోరుచున్నారు.

1. పొగాకు సరకుయొక్క కనీసధర నిర్ణయించాలి.

2. పొగాకు వస్తువుల కనీసధర నిర్ణయించాలి.

3. పొగాకు మార్కెట్ కమిటీ నిర్ణయించిన స్థలములలోనే వ్యాపారులు సరకులను కొనాలి.

4. మార్కెట్ కమిటీ రయితుల సరకును హామీగాపెట్టుకొని అవసరమైన ఖర్చుల కప్పులనిచ్చి సరకుకు సక్రమమైన ధర రాబట్టి పెట్టాలి.

## పంచాయితీ బిల్లు

మనదేశము పల్లెటూళ్ళమయము. ప్రభుత్వ ఆర్థికస్థితివల్ల గ్రామముల ఆర్థిక సౌష్టవము, సాంఘికవిధానము సంపూర్తిగా దెబ్బతిని పోయినది. ఈ పరిస్థితులలో ప్రభుత్వం అధికారాలులేని స్థానికసంస్థలను స్థాపించి యిదే స్వపరిపాలనయని మోస పుచ్చి స్వపరిపాలనకొరకు పోరాడుచున్న ప్రజలదృష్టిని ప్రక్కత్రోవలకు పట్టించి కొద్దిమందికి వోటింగ్ అధికారమునిచ్చి ప్రజలు యెన్నికలలో తన్నుకలాడే పరిస్థితులు సృష్టించింది. ఇది గ్రహించే కాంగ్రెస్ మంత్రి వర్గాల సమయములో ప్రకాశం



పంతులుగారు గ్రామ జీవితమును సరిదిద్దుట కన్నియవకాశములు కల్పించి, వయోజనులందరకు వోటింగ్ అధికారము కలిగించుతూ ఒకచట్టము చేయాలని ప్రయత్నించారు.

కాని మద్రాసుప్రభుత్వం దానికి విరుద్ధంగా కాంగ్రెస్ మంత్రివర్గాలు పోగానే గ్రామాధికారుల క్రిందకు పంచాయితీలను తీసుకొనిరావాలని జిల్లాకలెక్టర్లద్వారా తమ గుప్పిడిలో పెట్టుకోవలెనని ఒక బిల్లును ప్రజాభిప్రాయమునకు ప్రకటించగా, ప్రజాసంస్థలు, రాచకీయవేత్తలు, అందరు ఆబిల్లును ఖండించి ప్రజోపయోగమైన సలహాలనిచ్చిరి. ప్రభుత్వంనియమించిన సలహాదార్లచేత సాగించబడుచున్న మద్రాస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయమును నిరాకరించి తమ చెప్పుచేతులలో వుండే ఒకకమిటీని నియమించినది. చివరకు ఆకమిటీచేసిన సూచనలలో ప్రజలకు కించిత్తయినా లాభించే (1) వయోజన వోటింగు (2) పంచాయతీబోర్డు ప్రతినిధుల జాయింటు కమిటీలు (3) గ్రామాధికారులకు పంచాయతీలతో అధికారములేకుండా జేయుట (4) పంచాయితీలకు ఆర్థిక సౌష్టవముకలిగించుట మొదలగువాటిని పూర్తిగా త్రోసి పుచ్చి ఆకమిటీయిచ్చిన సలహాలలో అభివృద్ధినిరోధకమైన వాటినే తీసుకొని (1) నిరంకుశంగా జిల్లాకలెక్టర్లకు అధికారమునిచ్చుట (2) గ్రామాధికారులను పంచాయితీల కధినాయకులను చేయుట (3) శిస్తు 0—0—3 హెచ్చించుట యిల్లే పన్ను నిర్బంధముచేయుట (4) జిల్లాబోర్డుల పరిపాలననుండి తొలగించి అనవసరంగా ప్రజాధనమును వెచ్చించి ప్రత్యేకాధికారులను నియమించుటకు నిశ్చయించింది. యిది గ్రామ అభివృద్ధికి హానికరమని ప్రజాభిప్రాయమును పాటించవలసిన యీఫ్యాసిస్టు వ్యతిరేకపోరాట సమయమున నిరంకుశత్వముతో ప్రజాభిప్రాయమును అణచుటయని భావించుచూ వెంటనే ఆబిల్లును రద్దుజేసి ప్రజాసూచనల ప్రకారము క్రొత్తచట్టమును తయారుచేయవలయునని ప్రభుత్వమువారిని యీ సభవారు హెచ్చరించుచున్నారు.

గ్రామపంచాయితీలకు యీ క్రింది అధికారమును సంపాదించుటకు ఆందోళన చేయవలయునని యీ సభవారు కోరుచున్నారు.

(1) వయోజన వోటింగుహక్కు వుండాలి.

(2) పంచాయితీల యాజమాన్యాన గ్రామాలలో నిర్బంధవిద్య ప్రవేశపెట్టాలి. యిందుకయ్యే వ్యయము రాష్ట్రప్రభుత్వము భరించాలి.

(3) పంచాయితీల జాయింటుకమిటీల నేర్పరిచి విల్లులు అంచనాలు తయారు

చేయుటకు ప్రత్యేకఓవర్సీర్లను యేర్పరచుకొనుటకు పంచాయితీలలెక్కల సరిచూచు
టకు యితర అజ్మాయిషీ చేయుటకూ అధికారములు యివ్వాలి.

(4) పంచాయితీలు గ్రంథాలయాలు స్థాపించుటకు నిషేధింపబడని గ్రంథాలు,
పత్రికలు తెప్పించుకొనుటకు అధికారము గలిగివుండాలి.

(5) పంచాయితీలు రేడియోలు స్థాపించుటకు అధికారముండాలి. ఆంధ్ర
రేడియోస్టేషను నిర్మించి ఆంధ్రములో కార్యక్రమముండునట్లు ప్రభుత్వముచూడాలి.

బెంగుళూరు మదరాసు మొదలగు ప్రాంతాల్లోవున్న సైనికులకు ఆహారంగా
రయితులకు అత్యవసరమైన పశువులను వేలకొలది అధికధరలిచ్చి తీసుకొని పోతు
న్నారు. దీనికొకపద్ధతి లేక మంచి కుర్రలు, దూడలు, ఆవులు, యెనుములు పోతు
న్నాయి. దీనికి అనుకూలంగా కరువుకాలంలో మేతలేక రయితులు పశువులను
తెగనమ్ముకొంటున్నారు. ఇప్పటికీ పశువులధరలు విపరీతంగా పెరిగి దొరకడమే
కష్టమయింది. దీన్నివెంటనే ఆపకపోతే ముందు వ్యవసాయము ముఖ్యంగా
చిత్తూరు, అనంతపురం, జిల్లాలలో పెద్దదెబ్బతింటుంది. పంటకు వ్యవసాయానికి
పాడికి అనువైన పశువులను మిలటరీవారు కొనరాదని ప్రభుత్వమిదివరకే సలహా
యిచ్చినా వుపయోగము లేకపోయింది. కనుక మిలటరీ పశువులను, వ్యవసాయ
శాఖద్వారా కొనుక్కోవాలని ప్రభుత్వము వుత్తరువు చేయాలి. వ్యవసాయశాఖ
రయితులకు అవసరమైన పశువులను అమ్మరాదు. రయితులుకూడా తమపశువులను
ఈపరిస్థితుల్లో అమ్ముకోవడము మంచిదికాదని రయితుసంఘం ప్రచారం చేయాలని
ఈసభవారు తీర్మానించుచున్నారు.

నెల్లూరుజిలాలోని వెంకటగిరి యెస్టేటులో అనాదిగా రైతులు అడవులను కంచలను స్వతసిద్ధముగా వారికున్న హక్కుతో వుచితంగా అనుభవించుతూవచ్చిరి. తర్వాత జమీందారు రైతులను మోసముచేసి రైతులు అడవులను, కంచలను వుచితంగా అనుభవించకుండా, పరిహారముక్రింద, ములుమురేట్లు, వరవడిరేట్లు, అనుపేర్లతో, అదనపు శిస్తురేట్లను పట్టాలలో చేర్చుకొన్నాడు. గాని రైతులు అనుభవించవలశ్ని హక్కులను యెక్కడా లిఖితపూర్వకంగా వ్రాయబడలేదు. క్రమంగా జమీందారు రైతుల్లో పోటీలు కులకక్షలు పెంచి, స్వార్ధమును పురికొల్పి, కొన్ని కంచలను పట్టాలకిచ్చి, కొన్నిటిని యిజారాకు యిచ్చి, అడవుల్లో, కట్టెకంప, పచ్చి ఆకు తెచ్చుకొన్నందుకు పర్మెట్లు, పశువులు మేశినందుకు పుల్లరులు వసూలుచేయుటకు యేర్పాటులుచేసి యేడిపించుతున్నారు. ఇంతటితో వదలిపెట్టకుండా మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు, రైతులను పూర్తిగావారి స్వాధీనములో వుంచుకొను



టకుగాను జమీందారు మద్రాసు గవర్నమెంటువారి దగ్గరనుండి, యిండియన్ ఫారెస్టుఆక్టు జమీన్ యేరియాలో ప్రవేశపెట్టుటకు, అనుమతి పొందినారు. 1942 జూన్ జులై నెలల్లో గజెట్టులోగూడా శాసనముచేసినట్లు ప్రకటించియున్నారు.

అడవులను, కంచలను రైతులు వుచితంగా యెట్టి పరిహారము లేకుండా అనుభవించేట్టు చేయమని, అక్రమమైన అదనపుశిస్తురేట్లను రద్దుచేయమని రయితులు మొరపెట్టుతూ ఆందోళన చేస్తుంటే, పైపెచ్చు యిట్టి శాసనాన్ని యెస్టేటులో ప్రవేశపెట్టుట రయితులకు అన్నివిధాల అనాదిహక్కులకు మిక్కిలి హానికరము. గనుక గవర్నమెంటువారు అడవులను కంచలను రయితులు వుచితంగా అనుభవించుటకు యెస్టేటులాండు ఆక్టును సవరిస్తూ ప్రస్తుతము అమలు జరపపోయే యిండియన్ ఫారెస్టు ఆక్టును వెంకటగిరి యెస్టేటులో ప్రవేశపెట్టే శాసనాన్ని రద్దుచేయవలసినదిగా యీసభవారు మద్రాసు గవర్నమెంటువారిని కోరుచూ ఇట్టి శాసనాన్ని అమలు జరుగకుండా చేయుటకు తగిన ఆందోళన జేయవలయునని వెంకటగిరి యెస్టేటు రయితులను హెచ్చరించుచున్నారు.

## ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం 1943–44 బడ్జెటు.

| జమలు | | ఖర్చులు | |
| --- | --- | --- | --- |
| విరాళాలు | | ఆఫీసు ఖర్చులు | |
| రాష్ట్రిసంఘ సభ్యులు | 500–0–0 | | |
| విశాఖపట్నం | 25–0–0 | అద్దె | 15–0–0 |
| తూ. గో. | 200–0–0 | నౌకరు | 2–0–0 |
| ప. గో. | 200–0–0 | స్టేషనరీ | 5–0–0 |
| కృష్ణా | 1000–0–0 | పోస్టేజి | 10–0–0 |
| గుంటూరు | 500–0–0 | మేనేజరు | 30–0–0 |
| నెల్లూరు | 100–0–0 | | 62–0–0 |
| చిత్తూరు | 100–0–0 | పత్రికలు | 10–0–0 |
| కడప | 25–0–0 | | |
| అనంతపురం | 50–0–0 | ప్రయాణాలు | 100–0–0 |
| కర్నూలు | 25–0–0 | నెలకు | 172–1–0 |
| సాధారణ సంఘసభ్యులు | 500–0–0 | | 12 |
| | 3225–0–0 | పన్నెండునెలలకు | 2064–0–0 |

| జమలు | | ఖర్చులు | |
| --- | --- | --- | --- |
| | 32250—0—0 | | 2064—0—0 |
| సభ్యత్వరుసుం | 1150—0—0 | సైకిలు | 100—0—0 |
| ప్రతినిధుల రుసుం | 100—0—0 | ప్రింటింగు | 800—0—0 |
| | 4475—0—0 | ఎస్టాబ్లిష్‌మెంటు | 100—0—0 |
| | | లైబ్రరీ | 300—0—0 |
| | | స్కూళ్లు | 500—0—0 |
| | | అ. భా. కి. సభకుకోటా | 800—0—0 |
| | | | 4664—0—0 |

## పన్నుల రద్దు

ఆంధ్రరాష్ట్రంలో అన్నిగ్రామాలలో, పట్టణాలలో, రయితులు, కూలీలు, వగైరాలు వూరివెలుపలయున్న పొలములలో యిండ్లుకట్టుకొన్నారు. ఆ పొలములకు రివిన్యూపన్ను, నీటితరువ మునిసిపాలిటీపన్ను కొన్నిచోట్ల రివిన్యూనీటితరువలు మునిసిపాలిటీరివిన్యూలు రెండున్నూ వసూలుచేయుచున్నారు. నీటితరువ రివిన్యూ శిస్తులను రద్దుచేయవలసినదిగా ప్రభుత్వం వారిని యీసభవారు కోరుచున్నారు.

ఈ తీర్మానములను అమలులో పెట్టుటకై వెంటనే ఈ క్రిందిపనులను గావించండి.

(1) రైతుసంఘసభ్యులను విరివిగా జేర్పించండి.
(2) గ్రామ తాలూకా రైతు సంఘాలను ఏర్పర్చండి.
(3) తాలూకా, జిల్లారైతుసంఘాల ఆఫీసులను స్థాపించండి.
(4) ఆహారకమిటీలను. ప్రజారక్షణదళాలను ఏర్పర్చండి.
(5) రాయలసీమ యంతటా కరువు కమిటీలను పెట్టండి.
(6) అధికాహారోత్పత్తికి పూనుకొనండి.
(7) రైతువ్యవసాయ కూలి సామరస్యాన్ని ఏర్పర్చండి.
(8) రాయలసీమ ఫండును, రైతుసంఘనిధిని ప్రోగుజేయండి.
(9) ప్రతి 15 దినాలకు రిపోర్టులను పైసంఘాలకు పంపండి.

బెజవాడ
20—3—43

నండూరి ప్రసాదరావు,
ప్రధాన కార్యదర్శి.

# రాష్ట్ర, జిల్లా రైతుసంఘాల భోగట్టా

| | | |
|---|---|---|
| రాష్ట్రరైతుసంఘం | అధ్యక్షుడు:- | కడియాల గోపాలరావుగారు |
| | కార్యదర్శి:- | నందూరి ప్రసాదరావుగారు |
| | ఆఫీసు:- | గవర్నరుపేట, బెజవాడ. |
| విశాఖ | జిల్లా ఆర్గనైజరు:- | జొన్నలగడ్డ రామలింగయ్యగారు |
| | ఆఫీసు:- | మెయిన్‌రోడ్, విజయనగరం. |
| తూ. గో. | అధ్యక్షుడు:- | చిట్టూరి వెంకటదుర్గాప్రసాదరావుగారు |
| | కార్యదర్శి:- | చింతం సత్యనారాయణదాసుగారు |
| | ఆఫీసు:- | రాజమండ్రి |
| ప. గో. | అధ్యక్షుడు:- | పేటేటి వెంకటరత్నంగారు |
| | కార్యదర్శి:- | కృత్తివెంటి వెంకటేశ్వరరావుగారు |
| కృష్ణ | అధ్యక్షుడు:- | ముక్కామల నాగభూషణంగారు |
| | కార్యదర్శి:- | అ. వెం. శీ. రామారావుగారు |
| గుంటూరు | అధ్యక్షుడు:- | కొల్లా వెంకయ్యగారు |
| | కార్యదర్శి:- | కనగాల కుటుంబరావుగారు |
| | ఆఫీసు:- | గుంటూరు |
| నెల్లూరు | అధ్యక్షుడు:- | కాటూరి శీతారామిరెడ్డిగారు |
| | కార్యదర్శి:- | బస్వారెడ్డి శంకరయ్యగారు |
| | ఆఫీసు:- | ట్రంకురోడ్, నెలూరు |
| కడప | అధ్యక్షుడు:- | మేకా వెంకటసుబ్బయ్యగారు |
| | కార్యదర్శి:- | యన్. వరదారెడ్డిగారు |
| | ఆఫీసు:- | 7/45 హనుమప్పవీధి, కడప. |
| చిత్తూరు | అధ్యక్షుడు:- | నర్సింహారెడ్డిగారు |
| | కార్యదర్శి:- | ఆర్. యం. రత్నంగారు |
| | ఆఫీసు:- | తిరుపతి |
| అనంతపురం | అధ్యక్షుడు:- | బి. ఎరుస్వామిగారు |
| | కార్యదర్శి:- | ఐ. సదాశివన్‌గారు |
| | ఆఫీసు:- | కమలానగర్, అనంతపురం. |
| కర్నూలు | ఆర్గనైజింగు సెక్రటరీ | వి. రామశాస్త్రిగారు |
| | ఆఫీసు:- | క్రిష్ణంశెట్టిపల్లె (వయా) గిద్దలూరు |
| బళ్ళారి | జిల్లా ఆర్గనైజరు | పురిమెట్ల వెంకట్రామప్పగారు |